# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

బుధవారం, 18 సెప్టెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## లంబో'ధర' లడ్డూ!

**అత్యధికంగా బండ్లగూడలో రూ. 1.87 కోట్లు పలికిన లడ్డూ**

**బాలాపూర్ లడ్డూ రూ. 30.01 లక్షలు**

**గల్లీ నుంచి గేటెడ్ కమ్యూనిటీ వరకు వేలం పాటలు**

**హైదరాబాద్/బడంగ్‌పేట్:** భాగ్యనగరంలో గణేశ్ ప్రసాదం లడ్డూ వేలం పాట కొత్త రికార్డులు సృష్టిస్తోంది. గణపతి ప్రసాదం సొంతం చేసుకుంటే మంచి జరుగుతుందనే నమ్మకంతో వేలాది మంది భక్తులు వేలం పాటలో పాల్గొన్నారు. రూ.లక్షలు దాటి రూ.కోట్లు పెట్టి మరీ సొంతం చేసుకున్నారు. రిచ్‌మండ్ విల్లాస్‌లో గత ఏడాది రికార్డు స్థాయిలో రూ. 1.25 కోట్లకు లడ్డూ వేలం పాట జరగగా, ఈ ఏడాది అదే విల్లాస్‌లో ఆ రికార్డులను బ్రేక్ చేస్తూ - మిగతా 2వ పేజీలో



# నేనేమీ ఫామ్‌హౌస్ సీఎంని కాదు

## హైడ్రా ఆగదు.. అది ప్రకృతిని కాపాడుకునే యజ్ఞం.. ఎన్ని అడ్డంకులొచ్చినా కొనసాగిస్తాం




### రాష్ట్ర హక్కుల సాధనకు ఎన్నిసార్లైనా ఢిల్లీకి వెళ్తా

### యువత ఆకాంక్షలకు అనుగుణంగానే రాష్ట్ర పాలన

### సెప్టెంబరు 17ను వివాదాస్పదం చేయడం క్షమించరాని నేరం

### ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

*తెలంగాణ సంస్కృతి అంటే... తమ ఇంటి సంస్కృతి అని, తెలంగాణ అస్థిత్వమంటే.. తమ కుటుంబ అస్థిత్వమని గత పాలకులు భావించారు. మీ బిడ్డగా, తెలంగాణ గుండె చప్పుడు తెలిసిన వాడిగా అధికారంలోకి రాగానే సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాంది పలికా.*

*గత పాలకులు పదేళ్ల కాలంలో రూ.లక్ష వరకు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారు. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల వ్యవధిలోనే సుమారు రూ.18 వేల కోట్లను 22 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేశాం. అక్కడక్కడా ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించి ప్రతి ఒక్క అర్హుడూ లబ్ధి పొందేలా చేస్తాం. - సీఎం రేవంత్‌రెడ్డి*

**హైదరాబాద్:** "తెలంగాణ భవిష్యత్ రాష్ట్రంగా మాత్రమే కాదు... స్వచ్ఛమైన రాష్ట్రంగానూ ఉండాలి. ఆర్థిక, సాంస్కృతిక, పర్యావరణ పునరుజ్జీవం జరగాలి. ఒకప్పుడు లేక్ సిటీగా పేరొందిన హైదరాబాద్... ఈ రోజు ఫ్లడ్ సిటీగా దిగజారిపోవడానికి గత పదేళ్ల పాలకుల పాపాలే కారణం. వాటి ప్రక్షాళన కోసమే హైడ్రాను ఏర్పాటు చేశాం. ఇటీవల కేరళలో ప్రకృతి విలయతాండవాన్ని చూశాం. ఆ పరిస్థితి హైదరాబాద్‌కు రాకూడదు. హైడ్రా వెనుక ఎలాంటి రాజకీయ కోణం లేదు. అదొక పవిత్ర కార్యం. ప్రకృతిని కాపాడుకునే యజ్ఞం. కొందరు భూమాఫియాగాళ్లు... పేదలను ముందు పెట్టి, హైడ్రా లక్ష్యాన్ని నీరుగార్చే ప్రయత్నంలో ఉన్నారు. ఎన్ని అడ్డంకులొచ్చినా హైడ్రా ఆగదు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారంటీ ఇస్తుంది. ఇది నా భరోసా. ప్రజలు సహకరించాల్సిందిగా కోరుతున్నా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విన్నవించారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం పబ్లిక్‌గార్డెన్‌లో జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ ప్రసంగించారు. "గత పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు. రూ.7 లక్షల కోట్ల అప్పు చేశారు. ప్రతినెలా అసలు, వడ్డీ కలిపి రూ.6 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సిన పరిస్థితుల్లో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ... ప్రజలకిచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేయడాన్ని ఒక సవాల్‌గా స్వీకరించాం. అప్పుల పునర్ వ్యవస్థీకరణకు ప్రయత్నిస్తున్నాం. కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను తెచ్చుకోవడానికి - 2వ పేజీలో



### ఇక సెలవంటూ గంగమ్మ ఒడికి

# గణపయ్య

హైదరాబాద్: భాగ్యనగరంలో లంబోదరుడి నిమజ్జన వేడుక మంగళవారం ఘనంగా జరిగింది. ఉ. 8 గంటల నుంచి అర్ధరాత్రి వరకు దాదాపు 4 లక్షల మంది భక్తులు నగరవ్యాప్తంగా జరిగిన నిమజ్జన కేంద్రాల వద్ద సందడి చేశారు. పలు కార్యాలయాలు, పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో రాజధానిలోని వివిధ ప్రాంతాల పెద్దలు, పిల్లలు, ఇతర జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఒక్క హుస్సేన్‌సాగర్ పరిసరాలనే 2.5 లక్షల మంది సందర్శించినట్లు పోలీసుల అంచనా. హైదరాబాద్‌వాసులు విశేషంగా భావించే ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన ఘట్టం మధ్యాహ్నానికే పూర్తయింది.





# విమోచనంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ వక్రభాష్యాలు

### పరేడ్‌గ్రౌండ్‌లో ఘనంగా విమోచన దినోత్సవం

### కాంగ్రెస్‌కు రజాకార్లపై ప్రేమ: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

### 6 గ్యారెంటీలను అటకెక్కించి ఏమార్చుతున్నారు

### బీఆర్ఎస్ సమైక్యతా దినోత్సవం ఎందుకు: బండి

**హైదరాబాద్, సెప్టెంబరు 17:** తెలంగాణ విమోచన దినోత్సవానికి కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు వక్రభాష్యం చెబుతున్నాయని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి మండిపడ్డారు. రజాకార్ల పార్టీ అయిన మజ్లిస్ నాయకుల అడుగులకు ఈ రెండు పార్టీలు మడుగులు ఒత్తుతూ.. - 2వ పేజీలో



# రాసి పెట్టుకో.. తొలగిస్తాం

### నీకిష్టమైతే జూబ్లీ హిల్స్‌లో నీ ఇంట్లో పెట్టుకో...

### అంతేకానీ తెలంగాణ తల్లి ఉండాల్సిన చోట కాదు

### సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబరు 17:** 'తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి.. ఆ తల్లి ఆత్మను అవమానించావ్! మేం అధికారంలోకి వచ్చాక సకల మర్యాదలతో రాజీవ్ విగ్రహాన్ని గాంధీ భవన్‌కు తరలిస్తాం. నీకిష్టమైతే జూబ్లీ హిల్స్‌లోని మీ ఇంట్లో పెట్టుకో! గణేశ్ నిమజ్జనం రోజు చెబుతున్నా.. రాసిపెట్టుకో... రాజీవ్ విగ్రహాన్ని సచివాలయం ముందు నుంచి తొలగిస్తాం'అని సీఎం రేవంత్ ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు. అనంతరం సచివాలయం ఎదుట రాజీవ్ విగ్రహం ఏర్పాటును నిరసిస్తూ ఆయన తెలంగాణ తల్లి విగ్రహానికి పాలతో అభిషేకం చేశారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని - మిగతా 2వ పేజీలో

# మహిళా సీఎంల ఢిల్లీ.. మమత తర్వాత అతిశీనే

**వాయిస్ టుడే ప్రత్యేక ప్రతినిధి:** దేశంలో మరే రాష్ట్రానికి లేని ఘనత రాజధాని ఢిల్లీకి దక్కింది. ఇక్కడ 25 ఏళ్లలో మూడోసారి మహిళ ముఖ్యమంత్రిగా అయ్యారు. వీరు ముగ్గురూ వేర్వేరు పార్టీలకు చెందినవారు కావడం గమనార్హం. కాంగ్రెస్ నుంచి షీలా దీక్షిత్, బీజేపీ తరఫున సుష్మా స్వరాజ్ సీఎంలుగా పనిచేశారు. ఇప్పుడు అతీశీ చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అవుతున్న రికార్డును దక్కించుకున్నారు.

### షీలా.. 15 ఏళ్లుగా..

1998 నుంచి 2013 వరకు షీలా దీక్షిత్ వరుసగా మూడు సార్లు (15 ఏళ్లు) సీఎంగా ఉన్నారు. అయితే, ఈమె కంటే కొద్దిగా ముందు సుష్మా స్వరాజ్ ఈ బాధ్యతలు చేపట్టారు. కానీ, అతి కొద్దికాలమే. 1998లో 52 రోజుల పాటు పదవిలో ఉన్నారు. మెజారిటీ లేక ప్రభుత్వం పడిపోవడంతో దిగిపోయారు. అప్పటికి ఆమె వయసు 46 మాత్రమే. అనంతరం జాతీయ రాజకీయాల్లోకి వెళ్లారు. షీలా దీక్షిత్ 60 ఏళ్ల వయసులో సీఎం అయ్యారు. అతీశీ 43 ఏళ్లకే బాధ్యతలు చేపట్టను న్నారు. అంటే.. ఒకరు అతి తక్కువ వయసులో సీఎం కాగా.. మరొకరు సుదీర్ఘ కాలం సీఎంగా ఉన్నారు. ఇంకొకరు అత్యల్ప సమయం సీఎం కుర్చీలో కూర్చున్నారు.

### దేశంలో రెండో మహిళా సీఎం

ప్రస్తుతం దేశంలో పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ మినహా ఏ రాష్ట్రానికీ మహిళా సీఎం లేరు. ఢిల్లీకి సీఎం కావడం ద్వారా దేశంలో రెండో మహిళా సీఎంగా ఆతిశీ నిలవనున్నారు.

### మయావతి నుంచి వసుంధర వరకు..

దేశంలో పలు రాష్ట్రాల్లో మహిళలు సీఎంగా పనిచేశారు. అయితే, ఢిల్లీకే ముగ్గురు మహిళలు సీఎంలు అయ్యారు. బెంగాల్ లో మమత 13 ఏళ్లకు పైగా సీఎంగా ఉన్నారు. మెహబూబా ముఫ్తీ (అవిభాజ్య జమ్మూకశ్మీర్), మాయావతి (యూపీ), రబ్రీ దేవి (బిహార్), జయలలిత (తమిళనాడు), ఆనంది పటేల్ (గుజరాత్), వసుంధర రాజే సింధియా (రాజస్థాన్)లు సీఎం పీఠం అధిష్ఠించారు.



వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 18 సెప్టెంబర్, 2024



# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సీఎం

**హైదరాబాద్, నారాయణగూడ:** ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జన కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి కొత్త ఒరవడికి నాంది పలికారు. ముందస్తు కార్యక్రమం లేకపోయినా ప్రజాపాలన దినోత్సవం ముగిసిన వెంటనే సచివాలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి అప్పటికప్పుడు నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిద్దామంటూ ఆకస్మికంగా బయలుదేరారు. దీంతో అధికారులు ఉరుకులు పరుగులుపెట్టారు. వాహనాల్లో వెళ్దామని అధికారులు సూచించినా వినకుండా సచివాలయం నుంచి కాలినడకన ట్యాంక్‌బండ్‌కు చేరుకొని నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడికి వచ్చిన భక్తులకు అభివాదం చేస్తూ మార్గంమధ్యలో వారితో సంభాషించారు. ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం చేసే క్రేన్-4ను పరిశీలించి డ్రైవర్‌తో మాట్లాడారు. జీహెచ్‌ఎంసీ కార్మికురాలిని పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. నిమజ్జనం ముగిసే వరకు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని నగర సీపీ సీవీ ఆనంద్‌కు సూచించారు. నిమజ్జనం సజావుగా జరగాలంటూ.. క్రేన్ డ్రైవర్లు, ఇతర సిబ్బంది భద్రత అత్యంత ముఖ్యమని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. క్రేన్ డ్రైవర్లు విశ్రాంతి తీసుకొనేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఏసీ స్లీపర్ బస్సులను నిమజ్జన కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని ఆదేశించారు. దీంతో అధికారులు రంగంలోకి దిగి హుస్సేన్‌సాగర్, ఐడీఎల్ చెరువు, సరూర్‌నగర్ చెరువు తదితర ప్రాంతాల్లో ఏసీ స్లీపర్ బస్సులను ఉంచారు. సీఎం వెంట పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ విజయలక్ష్మి, జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ తదితరులు ఉన్నారు.

# శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల జారీకి షెడ్యూలు విడుదల

**తిరుమల:** భక్తుల సౌకర్యార్థం తితిదే డిసెంబరు నెలకు సంబంధించిన తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్ల కోటాను విడుదల చేయనుంది. ఆర్జిత సేవా టికెట్లను బుధవారం (18వ తేదీ) ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ-సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ లక్కీడిప్ కోసం ఈ నెల 20న ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్ టికెట్లు పొందిన భక్తులు 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు రుసుము చెల్లించి ఖరారు చేసుకోవాలి. ఈ నెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ, సహస్ర దీపాలంకార సేవ టికెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవా టికెట్లను అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్లు, ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం కోటా విడుదల చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటా విడుదల చేస్తారు. 24న ఉదయం 10 గంటలకు డిసెంబరు నెల ప్రత్యేక ప్రవేశ దర్శనం రూ.300 టికెట్లు, మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో అద్దె గదుల బుకింగ్ కోటా విడుదల చేస్తారు. 27న ఉదయం 11 గంటలకు డిసెంబరు నెలకు సంబంధించి తిరుమల, తిరుపతికి చెందిన శ్రీవారి సేవా కోటాను, మధ్యాహ్నం 12 గంటలకు నవనీత సేవ, మధ్యాహ్నం ఒంటి గంటకు పరకామణి సేవా కోటా విడుదల చేస్తారు. భక్తులు https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్‌లో సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని తితిదే కోరింది.

# బుల్డోజర్ న్యాయం ఆపేయండి

**అక్టోబరు 1 వరకు మా అనుమతి లేకుండా ఒక్క కట్టడాన్నీ కూల్చొద్దు**

**ఆస్తుల అక్రమ ధ్వంసం రాజ్యాంగ ఉల్లంఘనేనని సుప్రీంకోర్టు స్పష్టీకరణ**

**దిల్లీ:** దేశంలోని ఏ ప్రాంతంలోనూ తమ అనుమతి లేకుండా నిందితుల ఆస్తులు సహా ఏ ఒక్క నిర్మాణాన్నీ అక్టోబరు 1 వరకు కూల్చివేయవద్దని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అక్రమంగా ఒక్క కట్టడాన్ని ధ్వంసం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినట్లేనని జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్ ధర్మాసనం మంగళవారం విస్పష్టం చేసింది. 'బుల్డోజర్ న్యాయం'ను తక్షణమే ఆపాలని నిర్దేశించింది. అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపునిచ్చింది. వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తుల ఆస్తులను పలు రాష్ట్రాల్లో బుల్డోజర్లతో కూల్చివేస్తున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా ఆ ఘటనలపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. తదుపరి విచారణను అక్టోబరు ఒకటో తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు తమ అనుమతి లేకుండా ఒక్క కూల్చివేతకూ పాల్పడవద్దని స్పష్టం చేసింది. వీటిని ఆపితే ఆక్రమణల తొలగింపు ఆలస్యమవుతుందన్న ప్రభుత్వ భయాలను కొట్టిపారేసింది. "వచ్చే విచారణ తేదీ వరకు మీ చర్యలను ఆపివేయాలని మేం కోరినంత మాత్రాన కొంపలేం మునిగిపోవు" అని వ్యాఖ్యానించింది. ఎవరైనా ఉల్లంఘిస్తే కోర్టుధిక్కరణ కేసును ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. అయితే, అనధికార, అక్రమ కట్టడాలకు తామేమీ రక్షణ కల్పించడం లేదనీ, చట్ట నిబంధనలు పాటిస్తూ వాటిని తొలగించవచ్చని స్పష్టం చేసింది. నిందితుల ఆస్తుల ధ్వంసం అంశంపై దేశవ్యాప్తంగా తగు మార్గదర్శకాలను రూపొందించాల్సి ఉందని ఈ నెల 2న విచారణ సందర్భంగా పేర్కొన్నామని గుర్తు చేసింది. 'ఆ తర్వాత కూడా బుల్డోజర్ న్యాయం కొనసాగుతుందంటూ కొన్ని ప్రకటనలు వెలువడ్డాయి. బుల్డోజర్ స్టీరింగ్ ఎవరి చేతిలో ఉందనేదే ముఖ్యం' అంటూ ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను పరోక్షంగా ధర్మాసనం ప్రస్తావించింది. బుల్డోజర్ న్యాయాన్ని ప్రోత్సహించేలా, గొప్పగా భావించేలా ఉన్న అటువంటి వ్యాఖ్యలను నిలిపివేయటానికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సహకరించాలని కోరింది. నిందితుల ఆస్తులపైకి బుల్డోజర్లను నడిపించడం సరికాదని సెప్టెంబరు 2న సుప్రీంకోర్టు స్పష్టం చేసిన తర్వాత కూడా కూల్చివేతలు ఆగలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది తెలిపారు. చట్టానికి విరుద్ధంగా కూల్చివేతలు ఒక్క చోట కూడా జరగలేదని సొలిసిటర్ జనరల్ అంతకుముందు ధర్మాసనానికి తెలిపారు. దీనికి రంగు పులిమే యత్నం జరుగుతుందని ఆరోపించారు. ఈ కేసులో ప్రధాన పిటిషనర్‌గా జమీయత్ ఉలమా ఏ హింద్ వ్యవహరిస్తోంది. యూపీ ప్రభుత్వం పక్షాన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

# నేనేమీ ఫామ్‌హౌస్ సీఎంని కాదు

మొదటి పేజీ తరువాయి

గట్టి ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ విషయమై నేనే స్వయంగా దిల్లీకి వెళ్లి.. ప్రధాని సహా కేంద్ర మంత్రులందరికీ వినతిపత్రాలు ఇస్తున్నా. నా పర్యటనల మీద విమర్శలు చేస్తున్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేదదీరడానికి నేనేమీ ఫామ్‌హౌస్ ముఖ్యమంత్రిని కాదు. రాష్ట్రం నుంచి మనం పన్నుల రూపంలో కొన్ని వేల కోట్లు చెల్లిస్తున్నాం. అందులో మన వాటా తిరిగి తెచ్చుకోవడం మనహక్కు. అందుకోసం ఎన్నిసార్లైనా దిల్లీకి వెళ్తా" అని సీఎం స్పష్టం చేశారు. "తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి, యువ వికాసానికి, మహిళా స్వావలంబనకు, రైతు సంక్షేమానికి, బడుగు బలహీనవర్గాల సామాజిక, ఆర్థిక ఉన్నతికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉంది. సెప్టెంబరు 17... ఇకపై ప్రజాపాలన దినోత్సవం. తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులు. వారి ఆలోచనలే మా ఆచరణ. వారి ఆకాంక్షలే మా కార్యాచరణ" అని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

**ఈ రోజు తెలంగాణ ప్రజల విజయం**

"ఓ నిజాము పిశాచమా... కానరాడు



నిన్నుబోలిన రాజు మాకెన్నడేని. తీగలను తెంపి అగ్నిలో దింపినావు. నా తెలంగాణ కోటి రతనాల వీణ"... 76 సంవత్సరాల కిందట తెలంగాణ గడ్డపై రాచరికానికి, నియంతృత్వానికి, పెత్తందారీతనానికి వ్యతిరేకంగా మహాకవి దాశరథి కృష్ణమాచార్య అక్షరీకరించిన కవితా నినాదమిది. తన ప్రాణాలను ఒడ్డి సాయుధ పోరాటానికి ఊపిరి పోసిన గొప్పవ్యక్తి దొడ్డి కొమురయ్య. ఆనాటి సాయుధ పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నా.

**ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణాల లబ్ధి**

"మన ఆడబిడ్డలు 87 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాల లబ్ధిని పొందారు. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో కొత్త భవనాన్ని నిర్మించబోతున్నాం. ఆడబిడ్డలకు రూ.500కే వంటగ్యాస్ ఇవ్వడం ద్వారా 43 లక్షల కుటుంబాలకు మేలు చేశాం. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్తు వినియోగమున్న 49 లక్షల ఇళ్లకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం. ఈ ఏడాది 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించబోతున్నాం. అధికారంలోకి వచ్చిన తొలి మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగ నియామక పత్రాలిచ్చాం. గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశాం. 11,062 పోస్టులతో డీఎస్సీ నిర్వహించాం. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ ప్రకటనలిస్తున్నాం. వచ్చే అయిదు సంవత్సరాలలో 63 లక్షల మంది ఆడబిడ్డలకు రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వనున్నాం. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణి కేంద్రాన్ని ఏర్పాటు చేశాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# విమోచనంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ వక్రభాష్యాలు

మొదటి పేజీ తరువాయి

దగాకోరు రాజకీయాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. విమోచన దినోత్సవాన్ని కేంద్రమే అధికారికంగా నిర్వహిస్తుండడంతో.. గత్యంతరం లేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభు త్వం కూడా తూతూ మంత్రంగా.. ప్రజలను తప్పుదోవ పట్టించేవిధంగా కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 'జాతీయ సమైక్యత దినం' పేరిట, కాంగ్రెస్ ప్రభు త్వం 'ప్రజా పాలన దినోత్సవం' అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాయని విమర్శించారు. మంగళవారం ఆయన సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన తెలంగాణ విమోచన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి.. పారా మిలటరీ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్‌గ్రౌండ్ వేదిక, అనంత రం మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఉద్యమాల్లోనే విమోచన పోరాటం మహోన్నతమైనదని, నిజాంకు వ్యతిరేకంగా ఇక్కడి ప్రజలు సాగించిన పోరు దేశంలోనే కాదు.. ప్రపంచ చరిత్రలోనే అపురూపమైన ఘట్టమన్నారు. "ప్రజలు ఎవరికి వారే స్వచ్ఛందంగా కత్తుళ్లు, గొడ్డళ్లు, వడిసెలు, రోకలి బండలు, కారం ముద్దలు పట్టుకుని, వాటినే ఆయుధాలుగా మలచుకుని, నిజాంపైన.. రజాకార్లపైన స్వాతంత్ర్యం కోసం పోరాడారు.
అయితే విమోచన పోరాట చరిత్రను కుట్రతో తొక్కిపెట్టారు" అని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో



విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఆనాటి పాలకులను నిలదీసిన కేసీఆర్.. ముఖ్యమంత్రి అయ్యాక స్వరం మార్చారని విమర్శించారు. "తన మిత్రపక్షమైన మజ్లిస్ ఆదేశాలతో.. విమోచన దినోత్సవంపై కేసీఆర్ వక్ర భాష్యాలు చెప్పారు. నిజాం దురాగతాలు, రజాకార్ల అకృత్యాల నుంచి విముక్తి పొందిన 17 సెప్టెంబరు ముమ్మాటికీ 'విమోచన దినోత్సవమే'. ఇందులో మరో వాదనకు తావులేదు" అని స్పష్టం చే శారు. నిజాం నియంతృత్వం నుంచి హైదరాబాద్ విముక్తి పొందిన రోజు 'జాతీయ సమైక్యత దినం' ఎలా అవుతుందని ప్రశ్నించారు. విమోచనకు, సమైక్యతకు సంబంధమేమిటని.. విమోచనకు, ప్రజా పాలనకు ఏం సంబంధముందని నిలదీశారు.

**మోదీ ప్రభుత్వ 100 రోజుల లక్ష్యం విజయవంతం**

2047 వికసిత్ భారత్ సంకల్ప్ లక్ష్యాలతో ముందుకెళ్తున్న మోదీ 3.0 ప్రభుత్వం.. తొలి వందరోజుల కోసం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని మంగళవారం విజయవంతంగా పూర్తిచేసుకుందని కిషన్‌రెడ్డి చెప్పారు. "ఇదే స్ఫూర్తితో.. వచ్చే ఐదేళ్లు పని చేస్తాం. వ్యవసాయం, మౌలికవసతులు సహా కీలక రంగాల్లో రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టాం. పేదలు, మధ్య తరగతి, వెనుకడిన వర్గాల జీవితాలను మరింత సరళంగా మార్చేందుకు పలుకీలక సంస్కరణలు తీసుకొచ్చాం. 2024-25 ఖరీఫ్ సీజన్‌కు కనీస మద్దతు ధరను పెంచాం. రూ.28,600 కోట్లతో దేశవ్యా ప్తంగా 12 ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీలను ఏర్పాటుచేస్తున్నాం. తెలంగాణలోని జహీరాబాద్‌కూ స్మార్ట్‌సిటీ రాబోతోంది. 10 వందేభారత్ రైళ్లను ప్రారంభించాం. వీటిలో రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించినవే..!" అని 100 రోజుల్లో చేపట్టిన ముఖ్య కార్యక్రమాలను కిషన్‌రెడ్డి వివరించారు.

**మోదీ జన్మదిన వేడుకలు**

ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీ కె.లక్ష్మణ్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అప్పులే చెబుతారా..? అభివృద్ధి లేదా..?

## సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు ధ్వజం

**మెదక్ మున్సిపాలిటీ:** రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రస్తావించకుండా అప్పుల గురించి పదేపదే మాట్లా డుతూ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ పరువు తీస్తున్నారని ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మెదక్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. 16వ ఆర్థిక సంఘం ముందు మళ్లీ అవే అబద్ధాలను వల్లెవేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రం దివాలా తీసిందని, ఆర్థిక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు స్వయంగా ముఖ్యమంత్రి పదే పదే మాట్లాడటం రాష్ట్ర భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేయడమేనని పేర్కొన్నారు. రూ.6.85 లక్షల కోట్ల అప్పుందనే తప్పుడు ప్రచారాన్ని ఇంకెన్ని రోజులు చేస్తారని హరీశ్ ప్రశ్నించారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, మూలధన పెట్టుబడి, సంక్షేమాల కోసం నెట్‌గా చేసిన అప్పు రూ.4,26,499 కోట్లు మాత్రమేనని అసెంబ్లీ వేదికగా ఆన్ రికార్డ్ వివరించానని తెలిపారు. తెచ్చిన అప్పులను మూలధనంగా మార్చి, ఎన్ని ఆస్తులు, ఎంత సంపద సృష్టించామో లెక్కలతో సహా చెప్పామన్నారు. తొమ్మిదేళ్లలో తెలంగాణ దేశంలోనే తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో




నిలిచిన విషయాన్ని ఎందుకు చెప్పడం లేదని హరీశ్ ప్రశ్నించారు. 'రాష్ట్రం దివాలా తీసిందన్న మీ మాటలు విని పెట్టుబడులు పెట్టడానికి ఎవరైనా వస్తారా? రాజకీయ కక్షల కోసం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తారా? భావి తరాలకు శిక్ష వేస్తారా?'అని హరీశ్‌రావు నిలదీశారు. రాష్ట్ర ప్రతిష్టను కాపాడటం అంటే విదేశాలకు వెళ్లి ఇక్కడి డొల్ల కంపెనీల్లో బోగస్ పెట్టుబడులు పెట్టినంత సులువు కాదని ఎద్దేవా చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎప్పుడూ అగ్రస్థానంలో ఉండే తెలంగాణ, మీ పాలనలో టాప్ పది స్థానంలో కూడా స్థానం దక్కించుకోలేకపోయిందని మండిపడ్డారు.

# రాసిపెట్టుకో.. తొలగిస్తాం

మొదటి పేజీ తరువాయి

తాము నిర్ణయించిన స్థలంలో ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే రేవంత్ సర్కారు రాజీవ్ విగ్రహం పెట్టిందన్నారు. 'రాజీవ్ కంప్యూటర్ కనిపెట్టారని అంటున్నావు. కంప్యూటర్‌ను కనిపెట్టిన చార్లెస్ బాబేజ్ ఆత్మ బాధపడుతుందని నీకు తెలియదు'అని రేవంత్ రెడ్డిని విమర్శించారు. మన దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసింది రాజీవ్ కాదని, 1955లో టాటా గ్రూప్ సంస్థ పరిచయం చేసిందన్నారు.

# లంబో'ధర' లడ్డూ!

మొదటి పేజీ తరువాయి

ఆర్వీ దియా ట్రస్ట్ రూ.1.87 కోట్లకు లడ్డూను వేలంలో దక్కించుకుంది.

**బాలాపూర్ లడ్డూ ప్రధానికి బహూకరిస్తా..**

ప్రసిద్ధి చెందిన బాలాపూర్ గణేశ్ లడ్డూను బీజేపీ నేత, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. లింగాల దశరథ్‌గౌడ్, సామ ప్రణీత్ రెడ్డి, గీతాదేవి, కొలన్ శంకర్‌రెడ్డి మధ్య హోరాహోరీ పాట నడిచింది. చివరకు రూ.30,01,000 కొలన్ శంకర్‌రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. కాగా, బాలా పూర్ గణనాథుని లడ్డూను వేలంలో దక్కించుకోవడం సంతోషంగా ఉందని, ఈ లడ్డూని ప్రధాని మోదీకి బహూకరిస్తానని శంకర్‌రెడ్డి తెలిపారు.



# గణేశ్ నిమజ్జనంలో సీఎం మనవడి స్టెప్పులు

గణేశ్ నిమజ్జనంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మనవడు రియాన్ష్ రెడ్డి స్టెప్పులేశాడు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసం వద్ద వినాయకుడిని ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి నిమజ్జనానికి ఆ వినాయకుడిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో తరలించారు. రేవంత్ నివాసం ముందు రియాన్ష్ రెడ్డి నృత్యాలు చేశాడు. మనవడి డ్యాన్స్‌ను చూస్తూ సీఎం మురిసిపోయారు. రేవంత్ సతీమణి గీత, కుమార్తె నైమిషారెడ్డి సైతం రియాన్ష్ రెడ్డి డ్యాన్స్‌కు ఫిదా అవ్వడమే కాకుండా చప్పట్లు కొడుతూ ఉత్సాహపరిచారు.

# సమాజ సేవలో రిచ్‌మండ్

**హైదరాబాద్/బండ్లగూడ:** గత రెండు, మూడేళ్లుగా రికార్డు స్థాయిలో లడ్డూ వేలం పాట పాడుతూ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది రిచ్‌మండ్ విల్లాస్‌కు చెందిన ఆర్‌వీ దియా చారిటబుల్ ట్రస్టు. ఈ ఏడాది 1.87 కోట్లకు వేలం పాట పాడి రికార్డు నెలకొల్పింది. అసలు ఇంత మొత్తం డబ్బు ఎక్కడి నుంచి వస్తోంది.. ఈ నిధులను ఏం చేస్తారనే ఆసక్తికరమైన వివరాలను తెలుసుకుందాం..

**దాతల నుంచి సేకరించి..:** సాధారణంగా వేలం పాట అంటే ఎవరో ఒక వ్యక్తి పాడి ఆ లడ్డూని దక్కించుకుంటారు. కాకపోతే రిచ్‌మండ్ అపార్ట్‌మెంట్‌కు చెందిన వారంతా నాలుగు గ్రూపులుగా విడిపోయి వేలం పాట పాడుతుంటారు. ఎక్కువ మొత్తం పాడిన ఒక గ్రూపు వాళ్లు వేలంలో గెలిచినట్టు ప్రకటిస్తారు. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే మిగిలిన గ్రూపుల వాళ్లు పాడిన మొత్తం కూడా వేలంలో కలిపేస్తారు.

# ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన స్వాతం పలకడం సంతోషకరం: ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన స్వాతం పలకడం సంతోషకరమని, ప్రతి ఏటా జరుపుకునే ఈ నిమజ్జనోత్సవ కార్యక్రమం ఈ సంవత్సరం కూడా జరుపుకోవడం హిందూ సంప్రదాయానికి ఆనవాయితీగా రావడం ఆనందదాయకమని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి,లు అన్నారు. ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంగళవారంరోజు ఉప్పల్ చౌరస్తాలో ఉత్సవ సమితి ప్రతినిధుల బృందం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనానికి వెళ్తున్న విఘ్నేశ్వరులకు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చాలతో నిమజ్జనానికి పంపించడం కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్న ఈ సాంప్రదాయం ఈ సంవత్సరం కూడా ఘనంగా కొనసాగడం సంతోషకరమన్నారు. ఇందులో భాగంగా ఉప్పల్ చౌరస్తాలో సాంస్కృతి కార్యక్రమాలు, జబర్దస్త్ కామెడీ షో కళాకారులు, భజన కార్యక్రమాలతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ విచ్చేసి వినాయక నిమజ్జనానికి వెళ్తున్న విఘ్నేశ్వరులకు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చాలు అందించారు. ఈ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అదే రోజు ఉదయమే పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ



కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్, నూతన అధ్యక్షులు జెట్ట కిషోర్, మాజీ అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి ఏమండ్ల రామ్ రెడ్డి, సుక్క కిరణ్, లింగంపల్లి అనిల్, మాస శేఖర్ ఆలే నరేందర్ అలెగ్జాండర్, నవీన్ చారి,యుగేందర్, తదితరులు పాల్గొన్నారు.



## రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న నూతన రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 17(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ లో రూ. 50 లక్షల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ చెప్పడం నిర్మాణం పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ గోకుల్ ప్లాట్స్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన అంతర్గత సీసీ రోడ్ల ను దశల వారిగా పూర్తి చేస్తామని, ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తిరునని, ప్రజల సౌకర్యార్థం ,ప్రజావసరాల దృష్ట్యా త్వరలోనే రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందని, రద్దీ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని, రోడ్డు నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, రోడ్డు నిర్మాణము పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. అదేవిధంగా రోడ్డు నిర్మాణం పై అధికారులకు పలు సూచనలు చేశారు. రోడ్డు నిర్మాణం వలన ట్రాఫిక్ తగ్గి సమయం , వాహనాల ఇంధనం తగ్గునని, ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని,అదేవిదంగా మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ తగ్గించడానికి కోట్లాది ఖర్చు చేసి అనేక ఫ్లై ఓవర్ లు, రోడ్లు, లింక్ రోడ్లు పూర్తి చేశారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకుల్ ప్లాట్స్ నాయకులు సాంబశివరావు, బ్రిక్ శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, పితాని శ్రీనివాస్, సంజీవ రెడ్డి, శివాజీ, బృందరావు, సాంబయ్య, ప్రభాకర్, కృష్ణ, అష్రాఫ్, కరీం మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ విలీన దిన సందర్భంగా జెండా ఆవిష్కరించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17(వాయిస్ టుడే) నాటి హెూమ్ మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ దృఢ చిత్తంతోనే రజాకార్ల పాలన అంతమై తెలంగాణ ప్రజలు స్వేచ్ఛావాయులు పీల్చుకోగలిగారని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, అన్నారు. తెలంగాణ విలీన దినం సందర్భంగా మంగళవారం మూసాపేట మున్సిపల్ కార్యాలయం వద్ద ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా తెలంగాణ విలీన దినోత్సవాన్ని హైదరాబాద్ విలీనదినం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన దినోత్సవం జరుపుకోవడం ఆనందదాయకం అన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, తూమ సంతోష్ , ప్రకాష్ ,శివ చౌదరి, బచ్చుమల్లి పాల్గొన్నారు.

## రామంతాపూర్ శ్రీ లక్ష్మి గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ లడ్డు వేలం 6 లక్షల 80వేలు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రామంతాపూర్ శ్రీ లక్ష్మి గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ మెయిన్ రోడ్ లో గల గణపతి గత నవరాత్రులుగా మంచి పూజలు అందుకుని మంగళవారం నిమజ్జనం కోసం అలంకరించబడింది. ఇందులో భాగంగా గత 31 సంవత్సరాలు నుండి రామంతాపూర్ మెయిన్ రోడ్ లో నెలకొలపుతున్న మహా గణపతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సంవత్సరం లడ్డు వేలం పాటలో గరిక శివానంద్ ఆరులక్షల యానబై వేలు రూపాయల కు తీసుకోవడం సంతోషకరమని బిజెపి నాయకుడు బండారు వెంకట్రావు అన్నారు.

## స్వాన్ లేక్ అపార్ట్మెంట్స్ లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, సెప్టెంబర్ 17(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని స్వాన్ లేక్ అపార్ట్మెంట్స్ లో నెలకొల్పిన లంబోధరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాన్ లేక్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు నరేష్, జీవన్, అనిల్ రెడ్డి, చొల రాజేశ్వర్, సంతోష్, రమేష్ కుమార్, నాదెళ్ల రమేష్, సుబ్రమణ్యం, వాణి, సుజని, భాస్కర్ రావు, సుశీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి కార్యాలయం జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17(వాయిస్ టుడే) సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి కార్యాలయం దగ్గర కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాధవరం రంగారావు, బొట్టు విష్ణు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక లడ్డు వేలం పాట

### మొదటి లడ్డు రూ.1 లక్ష 75 వేలు

### రెండవ లడ్డు రూ.1 లక్ష 10వేలు. మూడవ లడ్డు రూ.50 వేలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ గణేష్ గడ్డ స్వయంభుగా వెలసిన శ్రీ సిద్ధి వినాయక ఆలయంలో గణేష్ నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల భాగంగా చివరిరోజైనా మంగళవారం వినాయకుడి మూడు లడ్డులను వేలంపాట వేశారు. వేలంపాటలో మూడు లడ్డులకు గాను రూ.3 లక్షల 35వేలకు భక్తులు దక్కించుకున్నారు. మొదటి లడ్డు గడ్డమీది నవీన్ రూ.1 లక్ష 75 వేలు, రెండవ లడ్డు రాయచూరు శ్రీవాణి వేణుగోపాల్, ఓడిఎఫ్ వెంకటేశం, రూ.1 లక్ష 10వేలు, మూడవ లడ్డు గడ్డమీది కుమార్ రూ.50 వేలకు వేలం పాటలో దక్కించుకున్నారు. వేలంపాటలో వినాయకుడి లడ్డులను దక్కించుకున్న ముగ్గురు భక్తులకు ఆలయ సిబ్బంది స్వామి వారి దర్శనం చేయించి, వారిని సన్మానించి లడ్డులను అందజేశారు. స్వామివారి లడ్డును దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని భక్తులు తెలిపారు. వినాయకుడి కృప, ఆశీస్సులతో తమ కుటుంబ సభ్యులతో పాటు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, వార్డు సభ్యులు, ఎంపిటిసిలు రాజు, హరి ప్రసాద్ రెడ్డి, వెంకన్న,ఆలయ ఇంచార్జి ఈవో శశిధర్, జూనియర్ అసిస్టెంట్లు ఈశ్వర్, సోమేశ్వర్, సిబ్బంది, అర్చకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## అంబర్పేట్ డివిజన్ న్యూ ప్రేమ్ నగర్‌లో లడ్డు అంబర్పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్ రాజశేఖర్ గంగాపుత్ర సొంతం

అంబర్ పేట, సెప్టెంబర్ 17బీ( వాయిస్ టూ డే): అంబర్పేట్ డివిజన్ న్యూ ప్రేమ్ నగర్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ విజయ గణపతి దేవస్థానంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాలలో లడ్డుని వేలం వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ విద్యార్థి విభాగం నాయకులు అంబర్పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్ రాజశేఖర్ గంగాపుత్ర 32వేలకు మహాగణపతి చేతిలో ఉన్న లడ్డు ప్రసాదాలని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర గంగపుత్ర మాట్లాడుతూ తాను సొంతం చేసుకున్న ఈ మహా ప్రసాదాన్ని భక్తులందరికీ పంచుతానని, అలాగే ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ భగవంతుని వేడుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మమ్మ ,మురహరి రాజ్, శ్రీనివాస్, లోకేష్ ,శ్రీను పాల్గొన్నారు.



## వీకర్ సెక్షన్ ఉత్సవ కమిటీ సభ్యులు

జూబ్లీహిల్స్ 17 సెప్టెంబర్ (వాయిస్ టుడే ) బొరబండ వీకర్ సెక్షన్ యూత్ గణేష్ మండపం లో నిమజ్జన మంగళవారం జరిగిన వేలం పాటలు 15 కేజీల లడ్డు రాజేందర్. 82,000 మరొక ఐదు కిలోల లడ్డు 52,000 రాజు దక్కించుకున్నారు, లి.. ట్యాంక్ బాండ్ లో అనంతరం అంగరంగ వైభవంగా వినాయకుని విమర్జనం జరిగాయి... సతీష్ చారి నవీన్ గౌడ్ మధుసూదన్. నాగరాజ్. రాజు గౌడ్ .బాలు .అఖిలేష్ .అనిల్ లక్ష్మణ్ తరలించడం జరిగిందని తెలిపారు..

## విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ యజ్ఞం మహెూత్సవ కార్యక్రమం

### పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్.

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 17 మేడిపల్లి : విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని శ్రీ విరాట్ విశ్వకర్మ పూజ కార్యక్రమం ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి విశ్వకర్మల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్, మాట్లాడుతూ.. ప్రపంచ సృష్టికర్త అయినటువంటి విశ్వకర్మ భగవానుడు ప్రపంచానికి పనిముట్లు అందించి మానవుడి జననం నుంచి తనువు చాలించేవరకు మానవ మనుగడకు అవసరమైన అన్ని వస్తువులను సృష్టించినటువంటి మహెూన్నత దైవమని అలాంటి విశ్వకర్మ భగవానుడి యొక్క జయంతి యావత్ మానవాళికి పండగరోజని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

## కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ వార్డు పరిపాలన భవన్ మోతినగర్ లో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంపిణి చేసిన స్థానిక కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజాకారుల పాలనను అంత మొందించిన రజాకార్ల నిజాం నిరంకుశత రూపుమాపిన దినంగా, నాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో తెలంగాణ హైదరాబాద్ సంస్థానానికి స్వతంత్రం వచ్చిందన్నారు, అనేక పార్టీలు ఒకరు విలీన దినమంటూ, మరొకరు విద్రోహమంటూ ప్రజలను రకరకాలుగా మభ్యపెడుతున్నారని, ఇది విలీనం కాదు, ఇది విచ్చినం కాదు, ఇది కేవలం విమోచన దినంగా ప్రజలందరూ భావించాలన్నారు. నాటి తెలంగాణ ఆడపడుచులను నిజాం రజాకర్ నిరం కుషత్వంలో బట్టలిప్పి బతుకమ్మలాడించిన చరిత్రలను మనం ఎన్నడు మరువకూడదని, బండి ఎనక బండి కట్టి 16 బండ్లు కట్టి ఏ బండ్ల పోతవ్ కొడుకో నైజాం సర్కరోడా అన్న నినాదాలను భావితరాలకు తెలియ జేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. శిస్తుల పేరుతో తెలంగాణ బిడ్డల రక్తాన్ని



తాగిండ్రాణి, అన్యాయాన్ని ఎదిరించిన అనేక మందిని చిత్రహింసలతో హతమార్చిన విషయాన్ని గుర్తు చేశారు. గుండ్రంపల్లి ఘటన కావచ్చు, బైరాన్ పల్లి ఘటన కావచ్చు, నిజాంబాద్ ఘటన కావచ్చు, సూర్యాపేట ఘటన కావచ్చు, వరంగల్ ఘనపూర్ ఘటన కావచ్చు, పాలకుర్తి ఘటన కావచ్చు, మోత్కూరు ఘటన కావచ్చు, జహీరాబాద్ ఘటన కావచ్చు,నారాయణఖేడ్ ఘటన కావచ్చు ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో ఏ మూల చూసినా హైదరాబాద్ సంస్థానంలో ఏ మూల చూసినా తెలంగాణ ప్రజల ఆర్తనాధాలు వినబడతాయన్నారు, ఇకపోతే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వ లాంఛనాలతో అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి పది సంవత్సరాలపాటు రకరకాల పేర్లతో ప్రజలకూ తెలంగాణ చరిత్ర హైదరాబాద్ సంస్థానం చరిత్రను మరుగున పడే విధంగా చేసిందన్నారు, ఇక కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఏనాడు అధికారిక లాంచనాలతోటి కాదు కదా తెలంగాణ విమోచన దినం అంటూ భారతీయ జనతా పార్టీ చేసిన కార్యక్రమాలను అడ్డుకుంటూ ఉద్యమకారులపై కేసులు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో కూడా విమోచన దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా అధికారికంగా నిర్వహించ బోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లేష్ గౌడ్, డాకయ్య, సద్గుణ రెడ్డి, పిట్టల మనోహర్, శోభ రాజన్, సతీష్ చారి, పోలాకి కిషోర్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, కృష్ణ యాదవ్, వెంకట్, బసవరాజు, మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 18 సెప్టెంబరు 2024



## మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా పరిపాలన దినోత్సవం వేడుకలు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17(వాయిస్ టుడే) మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు స్వాగతం పలికారు. కలెక్టర్ గౌతమ్ పొత్రు అనంతరం జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు, డీసీపీ కోటిరెడ్డి, మాజీ శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు అధికారులు కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు అరవింద్ రెడ్డి, మేకల మైఖేల్, దేవసహాయం రవి, లక్ష్మీనారాయణ, మహిళా నాయకురాలు రేష్మ, శ్రీధర్ చారి, శ్రీకాంత్ గుప్త, మల్లేష్ యాదవ్, గిరి నాయుడు, మోయిజ్, తదితరులు పాల్గొనారు.



## ఉప్పల్ గణేష్ ఉత్సవసమితి అద్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు

### ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల్ల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ దగ్గర ఏర్పాటు చేసిన చేసిన మహా గణనాధుని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు ముస్తి ప్రభాకర్ ,మంద సుమన్ రెడ్డి ,పాలకుర్తి ప్రవీణ్ ,తులసి లింగాల ఐలేష్ ,సంతోష్ , పాలడుగు లక్ష్మణ్ ,మంద మురళీకృష్ణ రెడ్డి ,ప్రశాంత్ రెడ్డి ,హనుమంత్ ,రాఘవేందర్ గుప్తా,కాలనీ అసోసియేషన్ సభ్యులు, వినాయక ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి,యజ్ఞ మహోత్సవం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17(వాయిస్ టుడే) విశ్వకర్మ లేనిదే విశ్వంబు లేదు, సృష్టికి మూలం విశ్వకర్మ అనేది జగమెరిగిన సత్యం, అలాంటి విశ్వ కర్మ జయంతి పురస్కరించుకుని, యువ స్వర్ణకార సేవా సంఘం కూకట్ పల్లి కమిటీ అధ్యక్షులు విశ్వనాథ చారి,ఉపాధ్యక్షులు మొహ్మద్ అహ్మద్ ఖాన్,జి ఎస్ జన విజయ్ కుమార్,కోశాధికారి,అనిల్ కుమార్ ల ఆద్వర్యంలో , శ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం,అంగరంగ వైభవంగా నిర్వహించారు, అనుపమ టవర్స్,భాగ్యనగర్ కాలనీలోని , ఏ కే గోల్డ్ వర్క్స్ జ్యువలరీ షాప్ ముందు, విశ్వకర్మ మండపం నిర్మించి అందులో ,విశ్వకర్మ విగ్రహం ముందు, అనేక మంది విశ్వబ్రాహ్మణులు కుటుంబ సభ్యులతో కలిసి విశ్వ కర్మ భగవాన్ యజ్ఞం ఘనంగా నిర్వహించారు, విశ్వకర్మ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం ,విశ్వకర్మ పతాక ఆవిష్కరణ గావించి ,కుటుంబ సభ్యులతో కలిసి యజ్ఞంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ,కూకట్ పల్లి టి డి పి నాయకుడు రామోజు శివకుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నవతెలంగాణ విలేఖరి భాస్కరా చారి, కమిటీ సంయుక్త కార్యదర్శి కంసాలి సంతోష్,కిటి సభ్యులు టి శంకర్,ఎస్ సత్యనారాయణ,మాచర్ల మురళీ,దంతనాల సుదర్శన చారి , ఏ, నరేష్,మానికుమార్,శివ,రవీంద్ర చారి,శేష చారి,మణికుమార్,మోర్త నమఃశివాయ ,కుటుంబ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## సిద్ది గణపతి వార్షిక బ్రహ్మోత్సవాలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్‌చెరు: పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవాలయంలో నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, పల్లకి సేవ, రథోత్సవాన్ని ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. హాజరైన సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పాండు, నరసింహారెడ్డి, తాజ మాజీ ఎంపిటిసిలు రాజు, హరి ప్రసాద్ రెడ్డి తాజా మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, వెంకన్న, ఆలయ ఈవో శశిధర్, గ్రామ పెద్దలు ప్రజలు,స్థానిక నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# నైజాం నవాబ్ సైన్యాన్ని వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టులది

### అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లే వెంకటరెడ్డి



వాయిస్ టుడే న్యూస్ చింతలపాలెం ప్రతినిధి: సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ చింతలపాలెం మండల కేంద్రంలో చింతలపాలెం.... నైజాం నవాబ్ సైన్యాన్ని వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టులదని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లే వెంకటరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వరోత్సవాల సందర్భంగా అమరవీల స్థూపాలకు పూలమాలవేసి నివాళులప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమికోసం పేద ప్రజల హక్కుల కోసం జరిగిన పోరాటంలో మల్లారెడ్డి గూడెం గ్రామానికి చరిత్ర ఉన్నదన్నారు. తెలంగాణ ప్రాంతంలో పేదలకు ప్రజలకు 10 లక్షల ఎకరాలు భూ పంపిణీ చేసిన చరిత్ర ఎర్రజెండాలను వారన్నారు. భూస్వాములకు, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిపిన పోరాటంలో ఎంతోమంది పేదలు ప్రాణాలర్పించినారని, మండలంలో ప్రభుత్వ భూములు పేదలకు ప్రభుత్వం పంచకపోతే తెలంగాణ పోరాటం స్ఫూర్తితో పేదలను సమీకరించి భూ పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బిజెపి ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాటం సంబంధంలేని బిజెపి ఆర్ఎస్ఎస్ హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటం బిజెపి నాయకుల మాటలు సరైన కావని విమర్శించినారు. ఎట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి, పేదలను ఐక్యపరిచి, ముందుకి నడిపించడంలో కమ్యూనిస్టులు అగ్రభాగాన ఉన్నారన్నారు. పేదలకు రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినారు. తెలంగాణ అంటే కమ్యూనిస్టులు కమ్యూనిస్టులు అంటేనే తెలంగాణ కోసం త్యాగాలు చేసి ప్రాణాలర్పించిన 3,000 మంది అమరవీరుల వారసంగా ఎర్రజెండా ముందుకి తీసుకుపోతామని వారు ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు, చింతలపాలెం మండల కార్యదర్శి కందుల సుందరమలేశ్వర రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శీను, గ్రామశాఖ కార్యదర్శి జంగాల పుల్లయ్య, మండల నాయకులు వీరబాబు, శీలం వెంకన్న, షేక్ జానీమియా, షేక్ మస్తాన్, వేముల భూలక్ష్మి, యరబోలు మోహన్ రెడ్డి, యరబోలు గోవింద రెడ్డి, మద్దూరు వెంకటరెడ్డి, షేక్ మబ్బుల్, కందుల భాస్కర్ రెడ్డి, బ్రహ్మం, లాలయ్య, నరేంద్ర బాబు, సత్యనారాయణ, పుల్లారెడ్డి, అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా "ప్రజాపాలన దినోత్సవం" వేడుకలు

### ప్రజాభవన్‌పై జాతీయ జెండా ఆవిష్కరణ

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్17 (వాయిస్ టుడే) తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం ప్రజాభవన్ లో ఘనంగా ప్రజా పాలన వేడుకలు నిర్వహించారు. ప్రజాభవన్ పై ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రజా ప్రభుత్వ గ్యారంటీ పథకాలు అన్నారు. త్వరలో పేదలకు రేషన్ కార్డులు అందజేసే బాధ్యత తమపై ఉందన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు అందచేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటుగా సింగిల్ విండో మాజీ చైర్మన్, గడ్డ మల్లాయ గూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాల్ గ్రామ శాఖ యువజన విభాగం అధ్యక్షుడు దొంతమోని శ్రీకాంత్ గౌడ్, రామ లింగం, ఆరుట్ల మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జై హనుమాన్ యూత్ ఆద్వర్యంలో గణేష్ ఉత్సవాలు

యాదగిరిగుట్ట: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జై హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో బీసీ కాలనీ యాదగిరిగుట్ట వద్ద ఏర్పాటు చేసిన మండపంలో ప్రతిరోజు పూజలు ఘనంగా జరుగుతున్నాయి. భక్తులు విశేషంగా పాల్గొని గణపతిని దర్శించి తరిస్తున్నారు. ప్రత్యేక పూజలు పాల్గొంటున్నారు. సాయంత్రం ఇలా భజన కార్యక్రమంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంటుంది. కార్యక్రమంలో యూత్ సభ్యులు జానయ్య, ఇస్త్రారి, శ్యామ్ పాల్గొన్నారు.

## దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట:తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఆలేరు నియోజకవర్గం లో పలుచోట్ల జాతీయ జెండాను ఎగరవేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు



వాయిస్ టుడే:ఇబ్రహీంపట్నం ప్రతినిధి సెప్టెంబర్ 17: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓం జై విశ్వకర్మ లేని విశ్వంబు లేదారా విశ్వకర్మ యే ఈ జగతి జగతి మూలం. ఈ సృష్టికి పూర్వం విశ్వము లేని సమయంలో ఓంకార రూపుడై స్వయంగా ఉద్భవించినాడు విశ్వకర్మ భగవానుడు ఈ సృష్టిలో పంచముఖములతో స్వయంగా వెలిసినారు. సద్యోజాత వామదేవ అగోర తత్పురుష ఈశానా అనే ఐదు ముఖములతో కలిగి ఒక్కొక్క ముఖం నుండి పంచ బ్రాహ్మణులను సృష్టించారు వీరికి అనుగుణంగా పంచ మూర్తులు సృష్టించారు వీరే బ్రహ్మ విష్ణు మహేశ్వర ఇంద్రుడు సూర్యుడు అలాగే పంచ వాయువులు పంచేంద్రియాలు సృష్టించెను అలాగే నక్షత్రాలు భూమి జలం తేజస్సు వాయువులు సృష్టించి ఈ జీవకోటికి ప్రాణాలు పోసినటువంటి విశ్వకర్మ భగవానుడని కొనియాడారు. స్థానిక విశ్వబ్రాహ్మణులు యజ్ఞం హోమం అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో కోటగిరి వెంకట్ రాములు,మండలోజు మురళీధర్, శ్రీపాద ధర్మరాజు,మండలోజు వెంకట నరసయ్య, కోటగిరి వేణుగోపాల్ శ్రీపాద లింబాద్రి,పూసల లక్ష్మీ నరసయ్య, బెజ్జారపు రమణయ్య, అశోక్, రవీందర్, దినేష్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## టూర్స్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధుడు విశేష పూజలు

వాయిస్ టుడే/యాదగిరి గుట్ట: యాదగిరిగుట్ట పాత బస్టాండు ప్రాంగణంలో టూర్స్ ట్రావెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక ఉత్సవాలు జరిగాయి.ట్రావెల్స్ నిర్వాహకులు గణపతి నవరాత్రులు ప్రత్యేక పూజలు నైవేద్యాలు ప్రసాదాలు సమర్పించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుడుగు శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కాంసానీ రాజేష్,కోశాధికారి ఎస్ కే.పాష,ట్రావెల్స్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారం అభినందనీయం: హెచ్ఎం శిరీష



మిర్యాలగూడ సెప్టెంబర్ 17( వాయిస్ టుడే) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్పగూడెం నందు పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో మంచినీటి కొరత ఉన్నందున ఆ కొరతను తీర్చేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త గుడిపాటి నవీన్ 35వేల విలువ చేసే వాటర్ ఫిల్టర్ పాఠశాలకు బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం శిరీష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు దాతలు సహకరించడం అభినందనీయమని దాతల సహకారంతో విద్యార్థులు మంచి భవిష్యత్తును రూపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, వై.దామోదర్ రెడ్డి, పి.జగదీశ్వర్ రెడ్డి, వి.మాధవి, టి.శ్రీనివాసరెడ్డి, డి.జలరాం, యన్. చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

## పేరుకే ముగ్గురు మంత్రులు
### ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో రోడ్ల అధ్వానం

**అధ్వాన రోడ్లు.. ముదిగొండ జనం అవస్థలు**

**గోతులలో నిలిచిన ఆర్టీసీ బస్సు**

**ధ్వంసమైన ఆర్అండ్‌బీ రహదారులకు కానరాని మరమ్మతులు**



ముదిగొండ మండలం సెప్టెంబర్ 17 వాయిస్ టుడే : ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలో కొన్ని చోట్ల రోడ్లు గోతులతో దర్శనమిస్తున్నాయి. అధ్వానంగా ఉన్న పలు రహదారులపై ప్రయాణికుల ఒళ్లు గుల్లవుతోంది. ఖమ్మంనుంచి ముదిగొండ వెళ్లే రహదారిపై నిత్యం గ్రానైట్ లారీల కారణంగా గుంతలు పడ్డాయి. భారీ వాహనాలు, భారీ వర్షాలు, వరదల కారణంగా పలు చోట్ల ధ్వంసమైన, గుంతలకు గురైన రహదారుల మరమ్మతుల గురించి ఎవరూ పట్టించుకోకపోవడంతో సమస్య జటిలమవుతోంది. మండలంలో ప్రధానంగా చిరుమర్రి, సువర్ణాపురం,ముదిగొండ, న్యూ లక్ష్మీపురం, తదితర గ్రామాల్లో ఎన్ హెచ్ 365 హైవే హెవీ లోడ్ వెహికిల్స్తో అంతర్గత రోడ్లు దెబ్బతిని ధ్వంసమయ్యాయి గత సంవత్సరాలుగా రోడ్ పోయకుండా కాలయాపన చేస్తున్న ఎన్ హెచ్ 365 హైవే యాజమాన్యం సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదని వారికి చీమ కుట్టినట్లు కూడా లేదని గత కొద్ది రోజుల క్రితం డిప్యూటీ సీఎం కాన్వాయ్ ఇదే దారిలో వెళ్లిందని మండల వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు ముగ్గురు మంత్రులు చొరవ తీసుకొని ధ్వంసమైన రోడ్లను మరమ్మత్తులు చేయించాలని వాహనదారులు, ప్రయాణికులు, మండల వాసులు కోరుతున్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా వేడుకలు జరిగాయి.కాలేజ్ ప్రాంగణ ఆవరణలో ప్రిన్సిపాల్ మంజుల జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో అమరులయ్యారని.తెలంగాణ విముక్తి కోసం భారత కేంద్ర రక్షణ శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం నవాబులను భారత్ సైన్యంతో చుట్టుముట్టి భారత్ దేశం నుండి నిజాం నవాబులు రజాకారులను తరిమికొట్టారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ అధికారి రాంబాబు,కాలేజ్ అధ్యాపకులు రాజు, కృష్ణ, రమేష్, హైమావతి, సుబ్బలక్ష్మి,నాగలక్ష్మి,రజిత,కాలేజ్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్, విద్యార్థులు పాల్గొన్నారు.




## పురపాలక సంఘం కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా జరిగాయి.మున్సిపల్ చైర్మన్ సుదాహేమెందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు సభ్యులు, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే) తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరుముళ్ళ పోషం ,కళాధర్ రెడ్డి, కట్ట ఈశ్వర చారి ,బంగారు వేణుగోపాల్, ఠాగూర్ దన్ సింగ్ ,దండు రాజేందర్, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరిస్తున్న కాంగ్రెస్, బీజేపీలు

**సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులు**

**రావులపెంటలో ఘనంగా సాయుధ పోరాట వారోత్సవాలు**



మిర్యాలగూడ సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే ): తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఓట్ల కోసం కాంగ్రెస్ బిజెపి పార్టీలు చరిత్రను వక్రీకరిస్తున్నాయని, సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయం నుండి శెట్టి పాలెం పచ్చరిగడ్డ మొల్కపట్నం మీదుగా రావులపెంట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రావులపెంటలోని సాయుధ పోరాట అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోరాటంలో అమరులైన పుట్ట మల్లయ్య భార్య లక్ష్మమ్మకు సీనియర్ నాయకులైన చింతకుంట్ల రాములు, గాదే పద్మ, బంగారయ్య లకు శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా జరిగిన వారోత్సవాల ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ విముక్తి కోసం కమ్యూనిస్టులు విరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు నిజాం నవాబుకు వ్యతిరేకంగా కులమతాలకతీతంగా ప్రాణాలను పణంగా పెట్టి పోరాడారని చెప్పారు ఆనాడు బిజెపి పార్టీ లేదని, అప్పుడు జరిగిన పోరాటం భూస్వామ్యులు నిజాం నవాబులకు వ్యతిరేకంగా పేద ప్రజలు చేసిన పోరాటం అని చెప్పారు కానీ బిజెపి నాయకులు దానిని ముస్లిం, హిందువుల పోరాటంగా చిత్రీకరించి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజాం నవాబు పాలనలో కీలకంగా ఉన్న నాయకులకు పదవులు ఇచ్చి కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచివేసేందుకు కుట్రలు చేశారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిజాం నవాబుకు మద్దతు తెలిపిందని ఇప్పుడు ప్రజా పాలన పేరిట దినోత్సవం నిర్వహించి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. 4000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు పేదలు ప్రాణాలు పోగొట్టుకున్నారని గుర్తు చేశారు ఆనాటి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు చిత్రీకరించే మోసాలను పసిగట్టి చైతన్యవంతులు కావాలని కోరారు. అమరవీరుల ఆశయాలను సాధించేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు ముందుంటారన్నారు. వారోత్సవాలు జరిగే సమయంలో సిపిఐ ఎం పార్టీ శాఖ మండల మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలను అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు నూకల జగదీష్ చంద్ర, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమడాల పరశురాములు, పోలె బోయిన వరలక్ష్మి, ఆయూబ్, నాయకులు శ్రీనివాస్, దేశిరం నాయక్, సత్యనారాయణ రావు, వాడపల్లి రమేష్, మాధవ రెడ్డి, కోటి రెడ్డి, కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి,కె. రమేష్, అరుణ, పాదూరి గోవర్ధనా, నాగిరెడ్డి, కుర్ర సైదా లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్యాలయం వద్ద ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, పిసిసి కార్యదర్శి పిన్నింటి రఘునాథ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17వ తారీఖున భారతదేశ యూనియన్ నందు విలీనమైన సందర్భంగా ఈ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం జరుపుకుంటున్నామని, ప్రతి సంవత్సరం ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారంటీల పథకాలను తెలంగాణ ప్రజలందరికీ లబ్ది పొందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మహిళా నాయకురాళ్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి ఎస్సై




కోదాడ /నడిగూడెం :సెప్టెంబర్ 17(వాయిస్ టుడే ప్రతినిధి ). ఈనెల 28.09.2024 వరకు ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని అన్ని కోర్టుల్లో నిర్వహించటం జరుగుతుందని, సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం ఎస్ఐ పి. అజయ్ కుమార్ కోరారు. కేసు పెండింగ్ లో ఉన్న వారు, మీ కేసును లోక్ అదాలత్ లో పరిష్కరించుకొవచ్చు అట్టి విషయమై ఈ క్రింద తెలిపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్ ( 8712540846 ) నెంబర్ కు సంప్రదించి మీ కేసును పరిష్కరించుకో వాల నీ,ఎస్ఐ అజయ్ కుమార్ కోరారు.

## బీజేపీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: తెలంగాణ విమోచన దినం సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో బిజెపి పార్టీ ఆఫీసు లో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశం మొత్తానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న వచ్చింది హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్నటువంటి నిజాం రాజు పాకిస్తాన్లో కలపడానికి ప్రయత్నించగా అప్పటి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ద్వారానిజాం ని ఎదిరించి ఈ యొక్క సంస్థానాన్ని ఒక సంస్థానానికి విముక్తి కల్పించి భారతదేశంలో అంతర్భాగం చేశారు కానీ ఇప్పుడు ఉన్నటువంటి పాలకులు కేవలం ఒక మత రాజకీయ పార్టీకి భయపడి తెలంగాణ విమోచన దినాన్ని అంత ఘనంగా నిర్వహించడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినాన్ని ఘనంగా గా జరపాలని ఈ సందర్భంగా కర్రె ప్రవీణ్ డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జెల్లా భానుచందర్ పట్టణ కార్యదర్శి దొమ్మట ప్రభాకర్ మహిళా మోర్చా అధ్యక్షురాలు బొడ్డు సుజాత ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజి నరేష్ రైతు మోర్చా అధ్యక్షులు సుడుగు రాజిరెడ్డి సీనియర్ నాయకులు భువనగిరి శ్యాంసుందర్ బొమ్మగాని రాజమణి బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి పలుగుల సురేష్ ఆకుల దేవేందర్ ఆలేటి కర్ణ ఆవుల సత్యనారాయణ వెంకటేష్ గాద వంశీ బొజ్జ శివ ఆలేటి శ్రీను హాలో కర్రే శ్యామ్ శివరాత్రి శ్రీశైలం శివరాత్రి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే) ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ జంగం కళ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్ మురళీకృష్ణ ,కౌన్సిల్ సభ్యులు, మేనేజర్ డి స్వామి, రెవెన్యూ అధికారి కె.సతీష్ సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ ,ఆర్.పి లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

సూర్యాపేట, సెప్టెంబర్17( వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ నందు జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పావార్, జిల్లా ఎస్పీ తో కలిసి వివిధ శాఖలు ఏర్పాటు చేయబడిన స్టాల్స్ ను సందర్శించారు. ముందుగా జిల్లా పౌర సంబంధాల శాఖ ద్వారా జిల్లాలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేయబడిన ఛాయ చిత్ర ప్రదర్శన ప్రారంభించి తిలకించారు, ఈ రోజు జరిగిన జండా ఆవిష్కరణ ,పోలీసుల ఖవాత్,స్పీచ్ ఫోటోలు వెంటనే ప్రదర్శించడంతో చూసి మేచ్చుకోన్నారు.తదుపరి ఉద్యానవన శాఖ స్టాల్ ను సందర్శించి వివిధ రకాల పూలు, పండ్లను, పట్టు పురుగులను, దారాలను పరిశీలించారు .వ్యవసాయ శాఖ స్టాల్ ను సందర్శించి నూతన పంటలను, సాగు వివరాలను అడిగి తెల్సుకున్నారు, ఏపూరి జానీ ఇడ్లురు గ్రామం, తిప్పర్తి మండలం, నల్గొండ జిల్లా నుండి తెచ్చిన డ్రోన్ ద్వారా పురుగు మందులను పిచ్చికారి చేసె విధానాన్ని పరిశీలించారు తదుపరి గ్రామీణ అభివృద్ధి శాఖ స్టాల్ ను సందర్శించి డ్వాక్రా ఉత్పత్తులను పరిశీలించి మహిళలను వాటి గురించి అడిగి తెల్సుకున్నారు తదుపరి మెప్మా, స్త్రీ, మహిళ శిశు సంక్షేమ శాఖ, షెడ్యూల్ కులముల అభివృధి శాఖ, గిరిజన అభివృద్ధి శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా అటవీ శాఖ, జిల్లా విద్య శాఖ ద్వారా ఏర్పాటు చేయబడిన స్టాల్స్ లను సందర్శించారు.

# వరంగల్ సమగ్రాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి

**విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం**

**ఎజిఎం ఆసుపత్రిలో మందుల కొరత అంటే సహించలేదు**

**అర్హత గల జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇస్తాం**

**ప్రభుత్వ స్థలాలు, పార్కులు కబ్జాచేసిన వారిపై చర్యలు**

**పశ్చిమ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి**

**డంపిగ్ యార్డుకు శాశ్వతపరిష్కారం చూపాలి: మంత్రి సురేఖ**




వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిని సారించారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులపై స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, మునిసిపల్ కమీషనర్, అధికారులతో మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం, పోచమ్మ కుంట మోడల్ గ్రేవీ యార్డ్, గ్రేటర్ వరంగల్ పరిధిలోని పార్కు స్థలాల ఆక్రమణ, రీజినల్ సైన్స్ సెంటర్ భూమి ఆక్రమణ, నాలాల ఆక్రమణలు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, వాటి పురోగతి, నిధుల కేటాయింపు, డంపింగ్ యార్డ్, కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు, ఓఆర్ఆర్ పనులు, కాజీపేట ఆర్ఓబి, అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై మంత్రి సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండో పెద్ద నగరమైన వరంగల్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టారని, అందుకే తనను ఈ జిల్లాకు ఇన్చార్జి గా బాధ్యతలను అప్పగించారని అన్నారు. అందుకే వరంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఎడ్యుకేషన్, హెల్త్ అనేవి రెండు కళ్ళలాంటివని పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం తో పాటు వరంగల్ నగరాభివృద్ధి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించినట్లు పేర్కొన్నారు. నగర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులను కూడా విడుదలయ్యేందుకు కృషి చేస్తామన్నారు. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన వాటికి నిధులను కేటాయిస్తామన్నారు. పేదలకు పెద్దదిక్కుగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ఉందని ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు చుట్టుపక్కల ఉన్న జిల్లాలు , చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి వైద్య సేవల కోసం నిరుపేదలు వస్తుంటారని, అలాంటి ఆసుపత్రిలో మందుల కొరత అనేది సహించలేనిదని అన్నారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో మందుల కొరత రాకుండా చూసుకోవడంలో అధికారులు ఎంత మాత్రం నిర్లక్ష్యం వహించొద్దని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో విద్య వైద్యంపై ఎమ్మెల్యేలు తరచుగా పర్యటించాలన్నారు. ఎంజీఎం ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందే విధంగా పర్యవేక్షించాలన్నారు. అధికారులు సమన్వయంతో కృషి చేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చునని అన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో ఫిర్యాదులను స్వీకరించి వాటికి సంబంధించిన నివేదికను అందించాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ముప్పు నుండి ప్రజలను హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, అధికారులు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కాపాడినందుకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. పాత్రికేయులకు ఇంటి స్థలాల కేటాయింపు విషయంలో తమ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, తప్పకుండా ఇంటి స్థలాలను అందిస్తామన్నారు. గత ప్రభుత్వం పాత్రికేయుల ఇంటి స్థలాల విషయంలో కాలయాపన చేసిందని పేర్కొన్నారు. అలా కాకుండా అర్హులైన వారి జాబితాను ఆయా కమిటీలు అందిస్తే ఇంటి స్థలాలను కేటాయించేందుకు ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందన్నారు. ఇంటి స్థలాల విషయంలో ఆయా యూనియన్లు రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో ఒకసారి సమావేశమై చర్చించాలన్నారు. ఇటీవలనే హైదరాబాదులో పాత్రికేయులకు ఇళ్ల స్థలాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించినట్లు పేర్కొన్నారు. నాలాలపై ఎలాంటి నిర్మాణాలు ఉన్న ఉపేక్షించవద్దని, ఎంతటి వారు ఉన్న వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నాలాలపై నిరుపేదలు ఉన్నట్లయితే వారికి సరైన చోట నివాసం ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూమిని ప్రభుత్వమే తీసుకుంటుందని, ఎంత పెద్ద వాళ్ళు తీసుకున్న ప్రభుత్వం ఊరుకోదన్నారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు ఏవైనా ఉన్నట్లయితే వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కళాక్షేత్రం ప్రారంభోత్సవం కోసం వచ్చే నెల రెండవ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఉండనుందని పేర్కొన్నారు. వరంగల్ విమానాశ్రయం సంబంధించిన వివిధ అంశాలపై ఆర్ అండ్ బి మంత్రితో చర్చించనున్నట్లు తెలిపారు. డంపింగ్ యార్డ్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు నగరాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలన్నారు. ఇంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనకు వచ్చినప్పుడు డంపింగ్ యార్డ్ సమస్య ప్రస్తావనకు వచ్చిందని.. ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం జరగాలని అన్నారు.

అనంతరం స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్కు స్థలాలు చాలా చోట్ల కబ్జాకు గురయ్యాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. విలువైన పార్కు స్థలాల ఆక్రమణలపై చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వరంగల్ ఎంజీఎం అభివృద్ధికి, వసతుల కల్పనకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రిని కోరారు. ఆయా జిల్లాలకు సంబంధించిన, గ్రేటర్ వరంగల్ సంబంధించిన వివిధ అంశాలను గురించి కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్, కుడా అధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణలో కులగనన న్యాయబద్ధంగా జరగాలి

**కాపు కార్పొరేషన్‌కు మూడు వేల కోట్ల నిధులు కేటాయించాలి**

**నామినేటెడ్ పోస్టుల్లో కాపులకు ప్రాధాన్యత కల్పించాలి**

**మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు**

కోదాడ, సెప్టెంబర్ 17(వాయిస్ టుడే ప్రతినిధి.): రాష్ట్ర ప్రభుత్వం కులగలను న్యాయబద్ధంగా చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య ఆదేశాల మేరకు మున్నూరు కాపు సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేవియర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగనన చేపడుతున్న సందర్భంగా సర్వేను న్యాయబద్ధంగా చేసి అన్ని కులాల సంబంధించిన వివరాలను సమగ్రంగా చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులకు ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు. రాష్ట్రంలో మున్నూరు కాపులు సుమారు 60 లక్షల మంది 20% పైన ఉన్నారని అన్నారు. మున్నూరు కాపు ల సంఖ్య బలాన్ని నిర్ధారించేందుకు గ్రామ, పట్టణ, మండల, నియోజకవర్గ , జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సమగ్ర సర్వే చేస్తున్నట్లు తెలిపారు. మున్నూరు కాపుల సమగ్ర సర్వే ద్వారా ప్రభుత్వానికి ఒక నివేదికను అందించనున్నట్లు తెలిపారు. జనాభా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గంలో స్థానం కల్పించాలని నామినేట్ పదవుల్లో ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. మున్నూరు కాపు కార్పొరేషన్ కి చైర్మన్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. కాపు కార్పొరేషన్ కి మూడు వేల కోట్ల నిధులు కేటాయించాలన్నారు. జిల్లా కేంద్రాల్లో మున్నూరు కాపుల భవనాలు నిర్మించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మున్నూరు కాపులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. గత ఎన్నికల్లో మున్నూరు కాపులు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సన్నీరు మురళి, నియోజకవర్గ కోఆర్డినేటర్ బండ్ల కోటయ్య, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి కోలా నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నూనె సులోచన, పట్టణ ఉపాధ్యక్షులు కంబాల ప్రసాద్, పొనుగోటి సైదులు, గురవా రావు పాల్గొన్నారు.

## బాణాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



ముదిగొండ మండలం సెప్టెంబర్ 17 వాయిస్ టుడే : ఇక నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం' నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో రిలీజ్ చేసింది.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వ కార్యాలయాలు,పట్టణ,గ్రామీణ స్థానిక సంస్థల్లో జాతీయ జెండా ఎగురవేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు..అందులో భాగంగా ముదిగొండ మండల పరిధిలో బాణాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్ర పటాలకు పూలు వేసి నివాళులర్పించి,జాతీయ జెండాని ఎగురవేసిన పంచాయతీ కార్యదర్శి అరేపల్లి రాజు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఏ ఎన్.ఎమ్ లు. గ్రామ దీపికలు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతిభా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

నెల్లూరు, సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే): లైన్స్ జిల్లా గవర్నర్ క్లబ్ సందర్శన సందర్భంగా ప్రతిభ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ముందుగా లేబూరు మండల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. రామచంద్రారెడ్డి హాస్పిటల్ లో స్టీల్ కుర్చీలను, వాత్సల్య అనాధాశ్రమం లో వృద్ధుల పోషణ కోసం 25వేల రూపాయలను క్లబ్ సభ్యుడు మెంటా మురళి సహకారంతో అందజేశారు. రెస్ట్ క్యాన్సర్ హాస్పటల్ రోగులకు పౌష్టికాహారం అందజేయడం జరిగింది. చివరగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గౌతం కార్యదర్శి జనార్దన్ మరియు కోశాధికారి పార్థ సారథి లను మరియు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఆర్. ఎస్.ఆర్. నగర పాలక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సతీష్ కుమార్, నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ హెచ్. ఓ. డి. చంద్రమోహన్ రెడ్డి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డిలను ఉత్తమ ఇంజనీర్ గా లయన్ రియాజ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ రూపేష్ , ట్రెజరర్ శ్రీదర్, క్లబ్ ఫౌండర్ రామ్మోహన్, క్లబ్ సభ్యులు రాఘవేంద్ర, సునీల్,గణేష్, సతీష్కుమార్, శ్రీనివాసులు,హేమంత్,రాఘవ,పవన్,నరేంద్ర పాల్గొన్నారు.



## శ్రీ మద్ది ఆలయంలో భక్తుల తాకిడి

జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే): ఏలూరుజిల్లా, జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి దేవస్థానం చుట్టుపక్కల ప్రాంతాలనుంచే కాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు విచ్చేసి శ్రీ స్వామి వారి ఆలయము చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కుబడులు తీర్చుకుని, శ్రీ స్వామి వారికి అత్యంత ప్రీతీకరమైన తమలపాకులు (నాగవల్లీ దళములు)తో అష్టోత్తరం పూజలను, అన్నప్రాసనలు, వాహనం పూజలను ఆలయ అర్చకులచే నిర్వహించుకున్నారు. శ్రీ స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన సుమారు 1100 భక్తులకు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాద వితరణ చేశారు. మద్యాహ్నం1-00 గంట వరకూ శ్రీ స్వామి వారి దేవస్థానమునకు వివిధ సేవల రిపేణా 1,18,100 రూపాయల ఆదాయం సమకూరినట్లు దేవస్థానం ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల ఆదేశం మేరకు మంగళవారం వచ్చేనెల రెండో తేదీ వరకు జరుగు స్వచ్ఛ తహి సేవ పక్షోత్సవాలలో భాగంగా శ్రీ స్వామి వారి ఆలయ ఆర్చి వద్ద నుండి రాజ గోపురం వరకు రోడ్డుకు ఇరువైపుల శుభ్ర పరచుట జరిగిందని తెలిపారు. శ్రీ స్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈవో కొండలరావు వెల్లడించారు.



## భద్రాద్రిలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు !

భద్రాచలం, సెప్టెంబర్ 17 ( వాయిస్ టుడే): భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో విశ్వకర్మ వేదిక భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించి అనంతరం విశ్వకర్మ జెండాను తామరపల్లి చక్రపాణి చారిగారు ఆవిష్కరించారు. అనంతరం మహాదేవ సత్యనారాయణ చారి విజ్జగిరి రామాచారి తదితరులు మాట్లాడుతూ సృష్టికి మూలం విశ్వకర్మ అని అన్నారు.. విశ్వకర్మ వారి ఐదుగురు కుమారులు ఐదువృత్తులుగా ఉండి సృష్టి నిర్మాణానికి మానవ మనుగడకు కావలసినటువంటి సంపను సృష్టించిన భగవంతుడు విశ్వకర్మ అని అన్నారు. శ్రీ భగవాన్ విరాట్ విశ్వకర్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహి సాక్షి రామాచారి. ఆకోజు. సునీల్ కుమార్. చలపాక మధు. అనసూరి చలపతిరావు. మొబగాపు ఆనంద్ .వీరండి బ్రహ్మాచారి. తాతోలు దుర్గా చారి. పూసాల శ్రీనివాస్ చారి . దురిశెట్టి రామాచారి .రావులోజు రాజేశ్వర చారి. పొన్నాడ బ్రహ్మచారి. గాళ్ళ బ్రహ్మాచారి. ఆకోజు పృథ్వీ. బొల్లోజు జగన్మోహనా చారి మోబగాపు నవీన్. ఈశ్వర్. తిప్పర్తి అనిల్ చారి. పరంకుశం వినోద్ చారి. ఆలేటి మహేష్ చారి. పగడ సురేష్ చారి. కోటోజు రమేష్ చారి.కోకిరాల రవి కుమార్ తదితరులు ఉన్నారు.



## దెబ్బతిన్న పంటలకు తిరిగి రుణాలు ఇవ్వాలి

**వరదలు, భారీ వర్షాలు నష్టాలపై బ్యాంకర్లుతో ప్రత్యేక సమావేశం: కలెక్టరు ప్రశాంతి**

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి) ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు బీమా చెల్లింపులు, తిరిగి రుణాలు మంజూరు విషయంలో బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి కోరారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బ్యాంకర్లు, సమన్వయ శాఖల అధికారులతో స్పెషల్ జిల్లా కన్సల్టేటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా కలెక్టర్ బ్యాంకర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జూలై నెలలో సంభవించిన ఎర్ర కాలువ వరదలు, సెప్టెంబరు నెలలో భారీ వర్షాలు నేపథ్యంలో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో నష్టాలు జరిగాయని అన్నారు. జిల్లాల్లో జూలై నెలలో ఎర్ర కాలువ,గోదావరీ వరదలు సంభవించడం వల్ల గోపాలపురం, నిడదవోలు నియోజక వర్గాల పరిధిలో 10 వేల ఎకరాలు ముంపుకు గురైనట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులను తిరిగి పంట వేసేందుకు ప్రోత్సహించడం జరిగిందన్నారు. తిరిగి సెప్టెంబరు నెలలో సంభవించిన వరదలు కారణంగా ఎర్ర కాలువ దిగువ ప్రాంతానికి చెందిన 2,446 ఎకరాలు ముంపుకు గురి అయినట్లు తెలిపారు. ప్రకృతిపరంగా జిల్లాను విపత్తుగా ప్రకటించాలని సమావేశంలో ప్రతిపాదించడం జరిగిందన్నారు. క్రాప్ లోన్స్ మంజూరు, బీమా చెల్లింపుల విషయంలో బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టరు ప్రశాంతి సూచించారు.

గత రెండు నెలల్లో జిల్లాలో వరదలు, భారీ వర్షాలు నేపథ్యంలో 279.72 కిమీ ఆర్ అండ్ బి రహదారులు, 203.53 కీ మీ పంచాయతీ రాజ్ రహదారులు దెబ్బతిన్నాయని, 94 ఎకరాల్లో హార్టికల్టర్ ముంపుకు గురి అయినట్లు తెలిపారు. సమావేశంలో యూనియన్ బ్యాంకు రీజినల్ అధికారి ఏ. విశ్వేశ్వరరావు, డీసీసీ కన్వీనర్ ఎల్ డి ఎం డివి ప్రసాద్, వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా ఆర్ అండ్ బి అధికారి ఎస్ వి బి రెడ్డి, మత్స్యశాఖ అధికారికే. కృష్ణారావు, పంచాయతీరాజ్ డిఇ రామారెడ్డి, యూనియన్ జిల్లా ప్రాంతీయ అధికారి డి ఆర్ ఎం రావు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 18 సెప్టెంబరు 2024




## రైతాంగ పోరాట వారోత్సవాలు

కోదాడ ,సెప్టెంబర్17 వాయిస్ టుడే (ప్రతినిధి) సూర్యాపేట జిల్లా. మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా కొక్కిరేణి అమరవీరుల స్థూపాలకు పూలమాలలు వేసి అనంతరం స్వతంత్ర సమరయోధులు సిపిఎం సీనియర్ నాయకులు పోటు పుల్లయ్య ని సన్మానిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య ,శాఖ కార్యదర్శి నందిగామ సైదులు ,రావుల పెంట బ్రహ్మం ,పార్టీ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు ములకలపల్లి సైదులు ,ఎన్ శంబయ్య ,ఆర్ వెంకన్న ,దాసరి గురవయ్య ,వి సైదులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వాయిస్ టుడే, హనుమకొండ: సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో మరియు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 న ఆనాడు స్వరాష్ట్రం కోసం మరణించిన అమరులకు నివాళులు అర్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ ఇనాగాల వెంకట్రాం రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, వేముల శ్రీనివాస్, విజయ శ్రీ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మాజీ కార్పొరేటర్లు నాగరాజు, సుంచు అశోక్, రావుల సదానందం, బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, సీనియర్ నాయకులు, బాబా భాయ్, సయ్యద్ రజాలి, తౌటం రవీందర్, బొజ్జ సమ్మయ్య యాదవ్, రాజేశ్వర్ రావు, బండారి జనార్ధన్ గౌడ్, రహీమున్నిస్సా బేగం, సుగుణాకర్ రెడ్డి, సిరిల్ లారెన్స్, తాళ్ళపల్లి సుధాకర్, మొహమ్మద్ జాఫర్, సత్తు రమేష్, బి. శ్రీధర్ యాదవ్, షేక్ అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.




## డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన దినోత్సవం

భద్రాచలం, సెప్టెంబర్ 17 ( వాయిస్ టు డే ) భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జాన్ మిల్టన్ ఆవిష్కరించారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న జరిగిన ఆపరేషన్ పోలో అనంతరం ప్రజా పాలనకు ఏ విధంగా అవకాశం కలిగిందో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ హవీలా, అధ్యాపకులు హిమజ, రాగసుమ, శ్రీను, ఇన్చార్జి పీ డి కిరణ్ కుమార్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 17 2024 (వాయిస్ టుడే) : కేటీఆర్ పిలుపుమేరకు బెల్లంపల్లి మాజీ శాసనసభ్యుల ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న బత్తుల సుదర్శన్, నూనేటి సత్యనారాయణ టిఆర్ఎస్ నాయకులు పాత బస్టాండ్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించిన తర్వాత మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు గాని హామీలను ఇచ్చి 9 నెలల నుండి కేవలం కెసిఆర్ ని తిడుతూ పాలన చేస్తున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నారని దీనికే ప్రజా పాలన దినోత్సవం అని పేరు పెట్టి పబ్బం గడుపుతున్నారని ప్రజలందరూ దీనిని గమనిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ వాజిద్, జనరల్ సెక్రెటరీ రేవెల్లి విజయ్, మైనార్టీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ అలీ, టౌన్ వైస్ ప్రెసిడెంట్ అట్టే సత్యనారాయణ, రెండవ వార్డు ప్రెసిడెంట్ సబ్బాని అరుణ్, మైనార్టీ నాయకులు సాజిద్, ఖదీర్ పాషా, టౌన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలి

### ఎర్ర జెండా నాయకత్వాన జరిగిన తెలంగాణ పోరాటం

### తెలంగాణ ప్రాంత విముక్తి కోసం సాగిన పోరే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

### ప్రజల బతుకుల్ని బజారు పాలుజేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: నైజాం రాచరిక ప్రభుత్వం రద్దు కావాలి.. దున్నేవానికి భూమి ఇవ్వాలి.. రైతాంగానికి భూమి హక్కులు ఇవ్వాలి.. వెట్టిచాకిరీ రద్దు కావాలి.. మాతృభాషలోనే విద్యాబోధన జరగాలనే ప్రధాన డిమాండ్లతో ఈ పోరాటం జరిగిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం హనుమకొండ లోని గిరిజన భావన్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో ముఖ్య అతిధిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఈ పోరాట ఫలితంగా 10లక్షల ఎకరాల భూమి పంచబడిందన్నారు. 3వేల గ్రామాలలో ప్రజారాజ్యం ఏర్పడింది. భూమిశిస్తులు రద్దు చేయబడినాయని, వెట్టి చాకిరీ రద్దఅయిందని తెలిపారు. అప్పటి వరకూ నిర్బందంగా అమలు జరిగిన ఉర్దూ భాషలో విధ్యాబోధన రద్దు చేయబడి తెలుగు సంస్కృతి పునరుద్దరించబడిందని, అక్రమంగా రాసుకున్న అప్పుల పత్రాలు రద్దయ్యాయి అని, ఇంకా అనేక ఘన విజయాలు సాధించిన చరిత్ర ఎర్ర జెండా నాయకత్వాన జరిగిన తెలంగాణ పోరాటం అని, ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని పార్టీ శ్రేణులు ప్రజా ఉద్యమాలు చేపట్టాలని తమ్మినేని పిలుపునిచ్చారు. వీరవనిత ఐలమ్మ వర్ధంతి రోజయిన సెప్టెంబర్ 10 నుండి నిజాం సంస్థానం ఇండియాలో విలీనం జరిగిన సెప్టెంబర్ 17 వరకూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జరపాలన్న సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపును జయప్రదం చేసిన ప్రజలు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ మహత్తర పోరాటాన్ని కొంతమంది దుష్ట శక్తులు హిందూ, ముస్లింల వ్యతిరేక పోరాటంగా చిత్రీకరిస్తున్నారని, తెలంగాణ ప్రాంతంలో ఉన్న ముస్లిం రాజు అయినా నిజం కింద భూస్వాములు, జాగిర్దార్లయినా విస్నూర్ రాంచందర్ రెడ్డి లాంటి అనేక మంది ప్రజలపైన జరిపిన ఆకృత్యాలు అంత ఇంత కావు అని, ప్రజల పై పన్నుల పేరుతొ దోపిడీ చేసి మహిళలను చెరిపారని, వీటికి వ్యతిరేకంగా హిందూ ముస్లిం అనే తేడా లేకుండా సామజిక దోపిడి మరియు పీడనకు వ్యతిరేకంగానే తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి కోసం సాగిన పోరే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అన్నారు. ఆ పోరాటాన్ని స్మరించుకోవటానికి మాత్రమే కాదు అని.. ఆ పోరాట కర్తవ్యాలు పూర్తి కాలేదు అని.. మోడీ ప్రభుత్వ విధానాలు ప్రజల బతుకుల్ని బజారు పాలుజేస్తున్నాయని తమ్మినేని ఆగ్రహించారు. సాధించుకున్న కనీస హక్కుల్ని కాలరాస్తున్నాయని, పౌర హక్కులు, ప్రజాస్వామ్యం మృగ్యం అవుతున్నాయన్నారు. తెలంగాణా సాయుద రైతాంగ పోరాట స్ఫూర్తితో ఈ ప్రజా పోరాటాలను ముందుకు తీసుకుపోవడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళులు అని పిలుపునిచ్చారు. సభకు ముందు ఏకశిలా పార్క్ వద్ద ఉన్న సాయుధ పోరాట యోధుడు రను నాయక్ విగ్రాహానికి తమ్మినేని జిల్లా నాయకత్వం తో కలిసి పూలమాల వేశారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, ఎం.చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్, గొడుగు వెంకట్, తిరుపతి, రాములు, కాడబోయిన లింగయ్య, దీప, జిల్లా నాయకులు ఉప్పలయ్య, వాంకుడోతు వీరన్న, మంద సంపత్, భాను నాయక్, నోముల కిషోర్, కంచర్ల కుమారస్వామి, వల్లెపు రాజు, రమేష్, కుక్కమూడి రవీందర్, అశోక్, రజిత, రాఘవులు, పర్వతాలు, స్వరూప, ఓరుగంటి సాంబయ్య, రమేష్, రాజేందర్, పద్మ, శ్రీకాంత్, కరుణాకర్, ఎన్టీఆర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభించిన మంత్రి సీతక్క

భద్రాచలం, సెప్టెంబరు 17 ( వాయిస్ టుడే): భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ పరిది లోని వెంకటాపురం లో నూతనం గా ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ను మంగళవారం పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ప్రారంభించారు.మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతంలో జూనియర్ కళాశాల ప్రారంభించడం ఆనందంగా ఉందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మారుమూల గిరిజన బిడ్డలు, గిరిజనేతరులు ప్రాంత ప్రజలు ఇంటర్మీడియట్ చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించడం కొరకు ఈ కళాశాల ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మారుమూల గిరిజన ప్రాంతంలో జూనియర్ కళాశాల ప్రారంభించడం ఆనందంగా ఉందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు. కార్యక్రమం లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ , కలెక్టర్ దివాకర్ టి.యస్, ఎఎస్పీ శివం పాల్గొన్నారు.

## బెల్లంపల్లి కూరగాయల మార్కెట్‌లో అడ్వాన్స్ లేకుండా చిరు వ్యాపారులకు కిరాయికి ఇవ్వాలి

**ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా సాహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 17 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి కూరగాయల మార్కెట్లో అడ్వాన్స్ లేకుండా కిరాయి తక్కువతో కూరగాయలు వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు కిరాయికి ఇవ్వాలని తెలిపారు. అంతకుముందు కూరగాయల మార్కెట్ ఓపెన్ చేసినప్పుడు లక్కీ డ్రా లో వ్యాపారస్తులను ఎంపిక చేశారు, అప్పుడు కలెక్టర్ సమక్షంలో చిరు వ్యాపారులకు కిరాయి ఏముండదు అని, మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్, ముందు చిరు వ్యాపారులకు కలెక్టర్ చెప్పారని తెలిపారు. అయినా మున్సిపల్ అధికారులు చిరు వ్యాపారము చేసుకునే వారిని రెక్కడితే గాని డొక్కాడని వ్యాపారులను చాలా ఇబ్బంది పెడుతున్నారు అని వాపోయారు. వారు గత 30 సంవత్సరాల నుండి అక్కడే స్థలాలను ఆపుకొని కబ్జాలకు గురికాకుండా ఆ స్థలాన్ని కాపాడుకోని, మళ్లీ వారిని అడ్వాన్స్ అడగడం అనేది చాలా విడ్డూరంగా ఉందని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి బెల్లంపల్లి లోని కొత్తగా నిర్మించిన కూరగాయల మార్కెట్ చిరు వ్యాపారులకు కిరాయి తక్కువతో పాటుగా అడ్వాన్స్ లేకుండా చూడాలని లేకుంటే చిరు వ్యాపారస్తులను కలుపుకొని ఎం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో తగిన ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# గంగమ్మ ఒడికి చేరిన వినాయకులు

### జగిత్యాలలో కోలాహలంగా గణేష్ నిమజ్జనం

### తెల్లవారు జామువరకు కొనసాగిన గణపతులశోభాయాత్ర

### జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో పటిష్ట పోలీసు బందోబస్తు



రాయికల్(వాయిస్ టుడే): జగిత్యాలలో గణపతుల నిమజ్జనం భక్తుల ఆటపాటలు, వివిధ వేషాధరణలతో "జై బోలో గణేష్ మహారాజ్ కి జై" అనే నినాదాలతో కోలాహలంగా జరిగింది.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన పిదప ఉత్తర పూజ గావించిన అనంతరం ఆనందోత్సాహాల మధ్య అందంగా అలంకరించిన వాహనాల్లో గణపతులను పెట్టి నిర్వాహకులు నిమజ్జనం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో రెండు రోజులు నిమజ్జనం చేస్తుండగా సోమవారం ,మంగళవారం గణేష్ నిమజ్జనం చేశారు.

జగిత్యాల గణనాధులను చింతకుంట చెరువులో నిమజ్జనం చేయగా మున్సిపల్,రెవెన్యూ సిబ్బంది క్రేన్లను ఏర్పాటు చేయడమే కాకుండ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఎన్ని రకాల ఏర్పాట్లు చేయగా నిమజ్జనం ప్రశాంతంగా చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నేతృత్వంలో జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ పర్యవేక్షణలో జగిత్యాల పట్టణ జగిత్యాల రూరల్, ధర్మపురి, మాల్యాల సిఐ లు వేణుగోపాల్, కృష్ణారెడ్డి, రాం నర్సింహారెడ్డి, నీలం రవి లు , ఆర్ ఐ, ఎస్సైలు ,ఆర్ ఎస్సైలు, జిల్లా గార్డ్ , పోలీసులు టవర్ సర్కిల్, కొత్త బస్టాండ్ చౌరాస్తా, ఆర్డీఓ చౌరస్తా, చింత కుంట చెరువు, థిన్ కని చౌరస్తా, పాత బస్టాండ్, అన్నపూర్ణ చౌరస్తా తదితర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు చేపట్టగా గణపతుల శోభాయాత్ర బుధవారం ఉదయం వరకు కొనసాగగా ప్రశాంతంగా ముగియడంతో ఊపిరి పీల్చుకున్నారు.జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్లు, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి, కౌన్సిలర్లు కలిసి నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించారు.

విశ్వహిందూ పరిషత్ నాయకులు టవర్ సర్కిల్ వద్ద శోభాయాత్ర వినాయకులకు కొబ్బరికాయలు కొట్టి నిర్వాహకులకు మెమోంటోలు అందించారు. దేవిశ్రీ గార్డెన్ , బట్టివాడ, పోచమ్మవాడ, కృష్ణా నగర్, బై పాస్ రోడ్డు, విద్యానగర్ మైసమగడ్డ, వాణి నగర్, మోచి బజార్, జమ్మి గద్దే, మార్కండేయ గుడి, టవర్ సర్కిల్, పురానిపేట, భాగ్యనగర్, గోవిందుపల్లె, బీరయ్యగుడి, కొత్తవాడ తదితర ప్రాంతాల్లోని గణపతులను అందంగా అలంకరించిన వాహనాల్లో వినాయకులను కూర్చోబెట్టి జై గణేశా అంటూ పట్టణంలో శోభాయాత్ర నిర్వహించి చింతకుంటా చెరువులో నిమజ్జనం చేశారు.ఆయా గణపతి మండపాల నిర్వాహకులు నాయి బ్రాహ్మణ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు పెండెం మహేందర్,కాసవేన ప్రవీణ్, ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమన్వయకర్త కడకుంట్ల జగదీశ్వర్, జలందర్, ,చిట్ల అంజన్న, రాజశేఖర్, చిట్ల అశోక్, రియల్ ఎస్టేట్ జిల్లా యూనియన్ అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు వుటూరి నవిన్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, నారాయణ,పెండెం గంగారాం,బోయినపల్లి రమేష్, రచమల్లా శ్రీనివాస్ ,మర్రిపెల్లి సాగర్, బండి గంగారాం, పెండెం గంగాధర్, సింగం మహేష్, బింగి గంగాధర్, తునికి రమణ, గాండ్ల మహేష్, శేఖర్, మఠం శివ కుమార్, పాలడుగు మారుతి రెడ్డి, ద స్ట్రీట్ బాయిస్ యూత్ సభ్యులు కిట్టు రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గంగమ్మ ఒడికి చేరిన గణపతులను చివరిసారిగా కొలుస్తూ అందరిని చల్లంగా చూడాలని మళ్ళొచ్చే ఏడాదికి అత్యంత భక్తిశ్రద్ధలతో కొలుచుకుంటామని వినాయక సెలవికా అంటూ భక్తులు వేడుకుంటూ సాగనంపారు.

# సెప్టెంబర్ 17 తెలంగాణకు ముమ్మాటికి విద్రోహ దినమే

## సిపిఐ( ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న



దంతాలపల్లి సెప్టెంబర్17(వాయిస్ టుడే): సెప్టెంబర్ 17న తెలంగాణ ముమ్మాటికి విద్రోహ దినమే నని దంతాలపల్లి మండల కేంద్రంలో చిర్ర యాకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం, రజాకారు సైన్యాలు పటేల్ ,పట్వారి, జాగీర్దార్లు, దేశముఖ్, భూస్వాములు కొనసాగించిన అరాచకాలను, దోపిడీ, పీడన, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా నాడు తెలంగాణ సాయుధ పోరాటం కొనసాగిందన్నారు. ఆ పోరాటంలో ప్రజలు ఒడిశాలల తో, పొగ బాంబులతో వీరోచితమైన పోరాటం కొనసాగించారన్నారు. ఆ పోరాటంలో దున్నేవానికి భూమి కావాలని, శ్రామిక పీడిత వర్గ ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచారు. 3000 గ్రామాలను విముక్తి గా ప్రకటించుకొని ఎర్రజెండాను రెపరెపలాడించారన్నారు. నెహ్రూ, పటేల్ సైన్యాలు నిజాం, రజాకారు సైన్యాలు అరాచకాలు కొనసాగించి 4000 మంది కమ్యూనిస్టులను ఊచ కోత కోశారని. ఆ పోరాటాలను వక్రీకరిస్తూ ఈనాడు ఉన్న పాలకవర్గాలు ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటంలో లేని బిజెపి ఆర్ఎస్ఎస్ మూకలు ముస్లింలపై తిరుగుబాటు చేసి హిందువులు గెలిచిన రోజు అని విమోచన పేరుతో ప్రజల్ని మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని. ఈ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో చరిత్రను వక్రీకరిస్తున్నాయి. సెప్టెంబర్ 17న పోలీసుల చర్య ద్వారా తెలంగాణకు జరిగింది విద్రోహమేనని సిపిఐ(ఎం.ఎల్ )న్యూ డెమోక్రసీ ప్రజలకు పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నుడెమోక్రసీ నెల్లికుదురు సబ్ డివిజన్ కార్యదర్శి హరీష్,పిఓడబ్ల్యూ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఉపేంద్ర, తొర్రూరు డివిజన్ నాయకులు ఇరుగు నాగన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఏబీవీపీ అద్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

### విమోచన దినోత్సవాణ్ణి ప్రజాపాలన దినోత్సవం అనటం సిగ్గుమాలిన చర్య

వాయిస్ టుడే సెప్టెంబర్ 17 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వీర సావర్కర్ చౌరస్తా వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కన్వీనర్ వివేక్ మాట్లాడుతూ "భారత దేశం మొత్తానికి ఆగస్ట్ 15 1947న స్వేచ్ఛ లభించింది కానీ తెలంగాణ మొత్తం ఇంకా నిజాం పరిపాలనలోనే ఉంది.దేశ ప్రజలంతా స్వేచ్ఛా వాయువులు పిలుస్తున్నా కానీ తెలంగాణలో ఇంకా బానిస సంకెళ్లకు బందిలో ఉన్నారు. నిజాం పరిపాలన బ్రిటిష్ పరిపాలన కన్నా ఘోరంగా ఉండేది. ఇది ఎలాంటి పోరాటం అంటే రెండు వందల సంవత్సరాల దోపిడి, అణిచివేతకు నలభై ఏడు సంవత్సరాల తిరుగుబాటు, సాయుధ పోరాటం ఒక దశ వివిధ సంఘాలు, పార్టీలు, ప్రజాస్వామికవాదులు, రచయితల, ప్రజల సంఘటిత క్రమ-పరిణామ పోరాటమది.నానా అరాచకాలు సృష్టించారు హీనమైన బతుకులు వెళ్ళదీస్తున్న జనం గురించి అస్సలు పట్టించుకోకుండా ప్రజల నుండి బలవంతంగా వసూలుచేసుకున్న సొమ్ముతో విలాసాలు, జల్సాలు, భోగభాగ్యాలు చేసుకొనేవారు..ఇలా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో పేరుతో సైనిక బలగాలను తెలంగాణ నలుదిక్కుల నుండి మొదట నల్గొండ జిల్లాలో ప్రారంభమై శరవేగంగా నైజాం సంస్థానాన్ని భూస్థాపితం చేసే దిశగా తెలంగాణ అంతటా విస్తరించింది ఆర్మీతో పాటు ప్రజల తోడ్పాటు నిజాం సర్కార్ ను తరిమి కొట్టింది. దాదాపు 109 గంటలు సెప్టెంబర్13 నుంచి సెప్టెంబర్ 17 వరకు పోరాటం జరిగింది.సెప్టెంబర్ 17న 1948లో తెలంగాణ కు విమోచనం లభించింది. ఈ కార్యక్రమంలో నగర సంఘటన కార్యదర్శి జగదీష్ , నగర సంయుక్త కార్యదర్శి అనీష్, వినయ్, అభి, సాయి, నాఫీజ్, కార్తీక్, షోయబ్,అనిల్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంలో పాల్గొన్న రామకోటి రామరాజు

### భజనలలో, కీర్తనలతో గణపతుల నిమజ్జనం



వాయిస్ టుడే సెప్టెంబర్ 17 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ వినాయక నిమజ్జనం మంగళవారం నాడు హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా నిమజ్జనం జరిగింది. ఈ నిమజ్జన కార్యక్రమంలో గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9 రోజుల పాటు భక్తి, శ్రద్దలతో పూజించామని, చాలా మంది భక్తులు నామ సంకీర్తనలు, భజనలతో గణపతిని చిన్న, పెద్ద తేడా లేకుండా గంగమ్మ చెంతకు నిమజ్జనానికి తీసుకురావడం సంతోషకరం అన్నారు.

## 43వ డివిజన్‌లో తెలంగాణ తల్లీకీ ఉద్యమ కారుల పాలాభిషేకం

వరంగల్ ( వాయిస్ టుడే) సెప్టెంబర్ 17: గ్రేటర్ వరంగల్ 43 వ డివిజన్ లో సాయి నగర్ కాలనీ లో డివిజన్ కు తెలంగాణ ఉద్యమకారులు బి ఆర్ ఎస్ అధ్యక్షులు కెసిఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల ఆదేశానుసారము మంగళవారం నాడు ఉద్యమకారుల ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర రాజధాని హైదరాబాదు సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఈ సందర్బంగా ఉద్యమ ఉద్యమకారులు నిరసన తెలియజేసినారు ఈ కార్యక్రమం లో జయశంకర్, ఇల్లందుల రవి, మేకల సూరయ్య, ఎర్ర సాంబన్న,జోరిక సదన్న, యాదల జగపతి, కత్తెరపల్లి దామోదర్, కలకోట్ల క్రాంతి, కుమార్, మైదం శేఖర్, యాడాల భాస్కర్, ఉసిల్ల కిరణ్,తేలు రాకేష్,అంబాల ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విశ్వకర్మ జయంతి



వాయిస్ టుడే సెప్టెంబర్ 17 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) గజ్వేల్ నియోజకవర్గం లోని మర్కుక్ గ్రామంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు చారి ఆధ్వర్యంలోబ్రహ్మంగారి ఆలయంలో విశ్వకర్మ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం సభ్యులు వెంకటేష్ ,మహేష్ , కనకాచారి,బ్రహ్మాచారి, మరియు గ్రామ పెద్దలు రమేష్ గుప్తా, శంకర్ రెడ్డి, కానమైన ఏగొండ, పేర్ల చంద్రం, కుంట సత్యం, కిషోర్ రెడ్డి, సంజీవరెడ్డి, తులసి కరుణాకర్, లక్ష్మారెడ్డి, మేర సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, బాలకృష్ణ, బాలరాజు, నర్సింలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 17: వరంగల్ తూర్పు 41, వ డివిజన్ ఖమ్మం ప్రధాన రహదారి నాగేంద్ర నగర్ లో మంగళవారం నాడు శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం విశ్వకర్మ భగవాన్ పుట్టినరోజు సందర్భంగా విశ్వకర్మలంతా విశ్వ కర్మ మహోత్సవం పూజ నిర్వహించడం జరుగుతుంది. విశ్వ మానవాళి సుఖశాంతుల కోసం విశ్వకర్మ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం వరకు ఎంతో భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం కనుల పండుగగా నిర్వహించారు .అనంతరం వేలాది మందికి మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పోలోజు భాస్కరాచారి, శ్రీ విశ్వకర్మ యజ్ఞ కమిటీ గౌరవ అధ్యక్షులు నామోజు జగన్నాథ చారి, అధ్యక్షులు నామోజు కనకాచారి, కార్య నిర్వహణ అధ్యక్షులు కాసోజు వెంకటాచారి, ఉపాధ్యక్షులు చెల్లోజు రవి చారి, ప్రధాన కార్యదర్శి రాచమల్ల రామ్మూర్తి, సహాయ కార్యదర్శి కొండపర్తి వెంకటేశ్వర్లు, కోశాధికారి వెలుసోజు మురళి చారి, సహాయ కోశాధికారి శ్రీరామోజు రమేష్ చారి, ముఖ్య సలహాదారులు జూపాక నరేందర్, పొనుగోటి మనోహర్ చారి తో పాటు కార్యవర్గ సభ్యులు నంచర్ల వీరస్వామి, మహారాజు రాజు, అసం బ్రహ్మం, సాంబమూర్తి, ఆకోజు వీరస్వామి, ఎల్లా చారి, నంచర్ల ఈశ్వర్, కసుపాద శ్రీనివాస్, బాణాల రుకేందర్ తదితరులు పాల్గొన్నారు.



## టీఎస్ యూ టి ఎఫ్ ఆర్థిక చేయూత

దంతాలపల్లి సెప్టెంబర్17(వాయిస్ టుడే): దంతాలపల్లి మండలం, ముప్పారం కలాన్ కాంప్లెక్స్ లో పదిహేను సంవత్సరాలుగా సి ఆర్ పిగా విధులు నిర్వహిస్తున్న కవిత ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన మున్నేరు వాగు ఉప్పొంగడం కారణంగా ఆ వరదల్లో ఆమె అద్దెకు ఉంటున్న ఇల్లు పూర్తిగా మునిగిపోవడం వలన ఇంట్లో పూర్తి సామాను, బియ్యం , సర్టిఫికెట్స్, ఫ్రిడ్జ్ ,కూలర్స్ మరియు మిగతా అన్ని వస్తువులు ఉపయోగించుకోవడానికి వీలు లేకుండా అయ్యాయి అని తెలుసుకొని సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయ సంఘంగా టి ఎస్ యూ టి ఎఫ్ దంతాలపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సహకారంతో 10616/- రూపాయలను, పెద్దముప్పారం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సహకారంతో 10,000/- లను మండల నోడల్ అధికారి ఎం.శ్రీదేవి, టి ఎస్ యూ టి ఎఫ్ మహ-బాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ ఆధ్వర్యంలో కవిత కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి ఎస్ యూ టి ఎఫ్ జిల్లా కోశాధికారి నాగమల్లయ్య, మండల అధ్యక్షులు కొండ యాకయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్మనబోయిన వంశీకృష్ణ, ఉపాధ్యక్షులు రాపోలు విజయ్ కుమార్, భూక్యా పార్వతి రాథోడ్, బాధ్యులు రామారావు, చిరంజీవి, కొమ్మనబోయిన వెంకన్న ,రమేష్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు శంకరయ్య, శ్రీనివాస్ మోహన్, సోమేశ్వర్ రావు, సురేష్ బాబు, అర్పిత, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విశ్వకర్మ జయంతి

రాయికల్, వాయిస్ టుడే : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో శ్రీ వెంకటేశ్వర విశ్వబ్రాహ్మణ మనుమయ సేవా సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు గట్టుపల్లి రమేష్ కుమార్, బొమ్మ కంటి రాజేశం లు పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం సుమారుగా 400 భక్తులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజోజి మురళి ఉపాధ్యక్షులు సంకోజి శంకర్, ప్రధాన కార్యదర్శి ఏనుగుర్తి శంకర్, క్యాషియర్ గట్టిపెల్లి నరేష్ కుమార్ ఇమ్మడి విజయ్ కుమార్ మరియు సంఘ సభ్యులు , మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబరు 17: జాతీయ జెండాను ఆవిష్కరించి జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు సిబ్బందికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎంతో మంది త్యాగాలతోనే హైదారాబాద్ నిజాం సంస్థానం ఇండియన్ యూనియన్ గవర్నమెంట్ లో విలీనమైందని, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు స్వాతంత్రం సిద్ధించిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు సిబ్బందికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా ఎస్పీ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ హైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17న భారతదేశ యూనియన్ నందు విలీనమైన సందర్భంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.నేటితో 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు. తెలంగాణకు స్వాతంత్ర్యం సాధించడానికి కృషి చేసిన మహనీయుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్స్ పంకజ్ పరితోష్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,సిఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్,రమేష్,శివప్రసాద్,ఆర్ఐలు రవి,నరసింహారావు, లాల్ బాబు మరియు ఎస్సైలు,డిపిఓ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట మంగళవారం రోజు వచ్చిన ఆదాయము రూ. 23,25,994



వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం సోమవారం రోజు శ్రీస్వామి వారికి భక్తులు కానుకల వివరాల రూపంలో మంగళవారం రోజు వచ్చిన ఆదాయము రూ:23,25,994 /- అని ఆలయ ఈఓ భాస్కర్ రావు తెలిపారు.

## పాములపర్తి గ్రామంలో వినాయకుని దార్శించుకున్న తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి

వాయిస్ టుడే సెప్టెంబర్ 17( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగో వార్డ్ లో వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి దయతో గ్రామ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం వర్డ్ సభ్యులు అందరూ కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల్ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ ఉప్పసర్పంచ్ పద్మనార్సింలు, లక్ష్మణ్ ,స్వామి, నాగరాజు పంతులు ,వేణుగోపాల్,నవీన్,హరీష్, ఇతరులు పాల్గొన్నారు





## బస్ స్టాండ్ జంక్షన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రులు

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 17: వరంగల్ బస్ స్టాండ్ సమీపంలో లోని ఏస్ ఎన్ ఎం.జంక్షన్ వద్ద మున్సిపల్ స్మార్ట్ సిటీ నిధులు రూ.60 లక్షల వ్యయం తో ఏర్పాటు చేసిన జంక్షన్ అభివృద్ధి పనులను రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రెవిన్యూ సమాచార పౌర సంబంధాల గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇరువురు కలసి మంగళవారం నాడు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమం లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య నగర మేయర్ గుండు సుధారాణి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య వర్దన్న పేట శాసనసభ్యులు కే.ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ డా సత్య శారద కమీషనర్ డా అశ్విని తానాజీ వాకడే కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్ కావేటి కవిత ఉమా దామోదర్ యాదవ్ ఓని స్వర్ణలత భాస్కర్ ప్రవీణ్ ముష్కమల్ల అరుణ సుధాకర్ గుండు చందన పూర్ణ చందర్ పోశాల పద్మ స్వామి గౌడ్ భోగి సువర్ణ సురేష్ తో పాటు బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ శ్రీనివాస్ డి ఈ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రంగసాయిపేట లడ్డు ను 1 లక్ష 15 వేల 16 రూపాయలకు దక్కించుకొన్న భక్తులు

వరంగల్ ( వాయిస్ టుడే) సెప్టెంబర్ 17: వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42 వ డివిజన్ రంగసాయిపేట మహంకాళి యూత్ అసోసియేషన్ వారియర్ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మంగళవారం లడ్డువేలం పాటను నిర్వహించగా, ఈ వేలం పాటలో ఈగ అభినయ్ ,అవినయ్, అనూష లు లడ్డూను1 లక్ష 15వేల 16 రూపాయలకు వేలం పాట పాడి కైవసం చేసుకున్నారు. ఈ లడ్డును దివ్య చికెన్ సెంటర్ యజమాని కొండ్రెడ్డి నవీన్ రెడ్డి చేతుల మీదుగా వారు స్వీకరించారు. అనంతరం వినాయక నిమజ్జనాన్ని ఎంతో ఉత్సాహంగా శోభాయమానంగా నిర్వహించారు.కార్యక్రమం లో నల్గొండ జిల్లా నుంచి వచ్చినటువంటి చిడుతల రామాయణం కు చెందిన సుమారు 75 మంది కళాకారులు తమ భజనలతో భక్తుల లో ఉత్సాహాన్ని నింపారు. అదేవిధంగా విగ్రహ దాత మహమ్మద్ పాషాను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి యూత్ అసోసియేషన్ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవం

తొర్రూరు, సెప్టెంబర్ 17 వాయిస్ టుడే : తెలంగాణ ప్రాంతానికి నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిన సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా మంగళవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి,మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డిలతో కలిసి హమ్యా నాయక్ మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగష్టు 15 న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం మరో 13 నెలల పాటు నిజాం నిరంకుశత్వ పాలనలో ఉందని,చివరికి 1948 సెప్టెంబర్ 17న భారత ప్రభుత్వం ఆపరేషన్ పోలో సైనిక చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని,దీంతో సెప్టెంబర్ 17న విమోచన దినంగా పేర్కొంటారని, దీనిని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా ఉత్తర్వులు జారీ చేశాయని,అందుకే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా వేడుకలు నిర్వహించుకుంటున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ భూసాని రాము,కోఆప్షన్ సభ్యుడు జలీల్, నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి,కందాడి అచ్చిరెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి,మెరుగు మల్లేశం గౌడ్, గంజి దేవేందర్ రెడ్డి,బిజ్జాల ప్రసాద్,కిషన్ యాదవ్,బిక్షం గౌడ్,ధర్మారపు మహేందర్, రామ్ రెడ్డి,అలువాల సోమయ్య,వెంకట్ రెడ్డి, వెంకన్న యాదవ్, బండారి వెంకన్న,వెన్నం సోమిరెడ్డి, దేవేందర్ రాజు,తండా రవి యాదవ్,మహేష్ యాదవ్,బుచ్చి రాములు,శీలం హరిత,వెలుగు మహేశ్వరి,రామచంద్రు,నరేందర్, సురేందర్ నాయక్,రమేష్ నాయక్, బుచ్చమ్మ,అండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులు

### బీజేపీ ఆర్ఎస్ఎస్ లకు ఈ పోరాటంతో సంబంధంలేదు

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్

తొర్రూరు, సెప్టెంబర్ 17 వాయిస్ టుడే : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వాముల భూమికోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిందని, తెలంగాణకు నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం తోరూర్ మండలంలో కంటయపాలెం గుర్తురు అమ్మపురం గోపాలగిరి గ్రామాలలో అమరవీరుల స్తూపాల కు పుష్పాంజలి ఘటించి సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ వారోత్సవాలను ముగింపు సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ సిపిఎం తోరూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్ లు మాట్లాడుతూ, భూస్వాములు, రజాకార్ల వెట్టిచాకిరీ నీ ఎదిరించి సామాన్య ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ రగిలించిన చైతన్యం తో రైతులు నడిపిన నాటి పోరాటం చారిత్రాత్మకమైన దని అన్నారు. నాటి పోరాటం వల్ల 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని వారికి సందర్భంగా గుర్తు



చేశారు. ఈ పోరాటం ద్వారా 3 వేల గ్రామ ల లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటయ్యాయి అని వారు తెలిపారు.ఆ పోరాటంలో,దొడ్డి కొమరయ్య షోయబుల్లాఖాన్, పి.సుందరయ్య,ముగ్ధుమ్ మోహిఉద్దీన్, మల్లు స్వరాజ్యం లాంటి వారు వీరోచిత పాత్ర పోషించారని గుర్తు చేశారు.ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా సామాజిక,కులవివక్ష కు వ్యతిరేకంగా ఆ పోరాటం నేర్పిన అనుభవాలతో నేటి ప్రజలు దేశ సంపదలో సమాన వాటా కొరకు కుల,మతాలకు అతీతంగా,కేంద్ర రాష్ట్ర పాలకులు ఇచ్చిన వాగ్దానాల అమలుకోసం పోరాడాలని సూచించారు. ఆనాటి పోరాటం తో ఏమాత్రం సంబంధం లేని నే టీ బిజేపీ, ఆర్ ఎస్ ఎస్ సంస్థలు ముస్లిం పాలకులకు వ్యతిరేకంగా హిందువులు చేసిన పోరాటంగా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 వతేదీ వరకు వాడవాడలా ఈ వాస్తవాలు చెప్పాలని,ఆనాటి సామాన్య ప్రజలు, కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలను ఈ నాటి యువతకు తెలియజెప్పాలని కోరారు. నాటి పోరాట ఫలితంగానే తెలంగాణలో%ఇ% ఇప్పటికి అనేక ఉద్యమాలు కొనసాగుతున్నాయని అన్నారు కేంద్రంలో బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం నాటి చరిత్రను వక్రీకరిస్తూ రెండు సినిమాలు విడుదల చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి ఎలక్షన్లలో ఓటర్లను దండుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17 చరిత్రలో ఏం జరిగింది దాని ప్రాధాన్యత ఏమిటి ఎందుకు ఇంత వివాదాస్పదమవుతుందో ఇవన్నీ లోతుగా పరిశీలించాలని బిజెపి ఆర్ఎస్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఎండగడుతూనే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 కు వారసులు కమ్యూనిస్టులేనని సాయుధ పోరాటం లక్ష్యాలు ఇంకా నెరవేరలేదని ఆ నెరవేర్చే బాధ్యత ఈ తరం పై ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మా సిపిఎం పార్టీ తోరూర్ మండల నాయకులు , దోనక దర్గయ్య, మర్కా సాంబయ్య, గుద్దేటి సాయిమల్లు, ఉమగాని యాకయ్య, కొత్త వెంకట్రెడ్డి శంకరాచారి, ధరావత్ యాకన్న, సతీష్, ప్రమీల, శైలజ, తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ తొలి వాస్తు శిల్పి విశ్వకర్మ

తొర్రూరు, సెప్టెంబర్ 17 వాయిస్ టుడే : ప్రపంచపు తొలి వాస్తు శిల్పి సృష్టికర్త విశ్వకర్మ భగవాన్ అని విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ అసోసియేషన్ తొర్రూరు మండల మాజీ అధ్యక్షుడు కాసోజు శ్రీనివాస్ చారి అన్నారు. మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా ప్రతి మంగళవారం స్థానిక జయశంకర్ సర్కిల్ లో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈ మంగళవారం విశ్వకర్మ జయంతి పురస్కరించుకుని విశ్వకర్మ ప్లైవుడ్ షాప్ నిర్వాహకుల కాసోజు రాజేష్ సౌజన్యంతో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన అన్నదాన కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ.. మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయం అన్నారు. ఎంతోమంది నిరుపేదలకు ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా ఆకలి తీరుస్తున్న గొప్ప సంస్థ అని కొనియాడారు. భవిష్యత్తులో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాల్లో తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిరికొండ విక్రమ్ కుమార్, సంస్థ మండల అధ్యక్షుడు కాసోజు సాయినాచారి, సంస్థ గౌరవ సలహాదారులు కొత్త వెంకటరెడ్డి, సంస్థ ప్రతినిధులు రాజు, చరణ్, తదితరులు పాల్గొన్నారు.



## శేఖర్ అకాలమృతి తీరని లోటు

తొర్రూరు, సెప్టెంబర్ 17 వాయిస్ టుడే :పిడిఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జలగం శేఖర్ అకాల మృతి విప్లవభావాలకు తీరని లోటని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న, తొర్రూరు మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన శేఖర్ సంతాప సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా పిడిఎస్యు నాయకుడిగా ఎన్నో విద్యార్థి సమస్యలతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడినాడని అన్నారు. ఆయన ఆశయసాధన కోసం నేటి విద్యార్థి యువతరం కృషి చేయాలని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి,సిపిఎం మండల కార్యదర్శి బొల్లం అశోక్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బంధు నారాయణ, మురళీకృష్ణ నాగమల్లు,విద్యార్థి సంఘాల నాయకులు ఉపేందర్ తో పాటు ముంజంపల్లి వీరన్న, నకిరకంటి కొమరయ్య, లింగయ్య ,దుర్గయ్య ,నాగన్న ,లక్ష్మారెడ్డి తదితరులు సందేశం ఇవ్వగా తండా సురేష్ అధ్యక్షత వహించగా మాజీ విద్యార్థి నాయకులు మిత్రులు తదితరు ప్రసంగించి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

### విశ్వకర్మ సేవాసమితి ఆధ్వర్యంలో మహాఅన్నదానం



తొర్రూరు, సెప్టెంబర్ 17 వాయిస్ టుడే : తొర్రూరుమండల కేంద్రంలోని హరిపిరాల రోడ్డులో విశ్వకర్మ సేవా సమితి తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణులు భక్తిశ్రద్ధలతో , ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విశ్వకర్మ సేవాసమితి తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో సుమారు 800 మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ సందర్భంగా విశ్వకర్మ సేవాసమితి పతాకాన్ని మడుపు రాఘవాచారి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్వకర్మ సేవా సమితి నాయకులు మాట్లాడుతూ సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారికంగా గుర్తించి కార్మిక దినంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. నిరుపేద విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు కోరారు. చేతి వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న విశ్వబ్రాహ్మణులకు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక పరిమితుల అందించి చేత నివ్వాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు .ఈ కార్యక్ర మంలో విశ్వకర్మ సేవా సమితి తొర్రూరు శాఖ నాయకులు గజ్జల ఉపేంద్ర చారి, కల్లూరి శరత్ బాబు, తుమ్మనపల్లి నాగన్న , మారోజు సోమేశ్వర చారి , పెందోట సంతోష్ , ఆకారపు నవీన్ , గజ్జల శ్రీను, తాడూరి ఆదిత్య , పెద్దోజు ప్రణయ్ ,తంగళ్ళపల్లి శోభన్ బాబు, దాస రోజు రమేష్ , వంగల సోమేశ్వర్, తుమ్మలపల్లి సాయి బ్రహ్మం , ఆకారపు హరి, బోగోజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కొడిత్యాల సురేష్



కరీంనగర్ సెప్టెంబర్ 17(వాయిస్ టుడే)తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పట్టణం 36వ డివిజన్ మంకమ్మ తోట లో బిజెపి నేత, ఆర్యవైశ్య నాయకులు కొడిత్యాల సురేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది . తెలంగాణకు నిజమైన స్వాతంత్ర దినోత్సవం సెప్టెంబర్ 17 అని సురేష్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిలువేరు ప్రశాంత్, పతంగి శ్యాంసుందర్, గడప నాగరాజు, బలబత్తుల వెంకటేష్ రాజు ,రాజేందర్ ,శ్రీనివాస్, తదిరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలలో మున్సిపల్ కార్మికుల సేవలు భేష్

### దొంతి గోపి 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కరీంనగర్

### మునిసిపల్ సిబ్బంది, కార్మికులకు కృతజ్ఞతలు

### మున్సిపల్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ ప్రతినిధులు

కరీంనగర్ సెప్టెంబర్ 17(వాయిస్ టుడే)తొమ్మిది రోజుల పాటు కొనసాగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న మున్సిపల్ కార్మిక సిబ్బంది ఎంతో శ్రమపడి ప్రతి గణేష్ మండపం వద్ద ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ వ్యర్థాలు పేరుకుపోకుండా అటు భక్తులకు, ఇటు నగరవాసులకు పూర్తి సౌకర్యవంతంగా ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడానికి కృషి చేయడం పట్ల 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ



పక్షాన మున్సిపల్ కార్మికులు మరియు అన్ని విభాగాల సిబ్బంది సేవలను ప్రశంసిస్తూ నగర మున్సిపల్ కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్ పేయి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతాభివందనాలు తెలియజేయడం జరిగింది. అర్ధరాత్రి వరకు కొనసాగిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పర్యావరణాన్ని కాపాడే విధంగా పూర్తి బాధ్యతగా వ్యవహరించడం వారి కర్తవ్యం నిర్వహణకు నిదర్శనమని, కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఎప్పటికీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కమిషనర్ ను కలిసిన వారిలో నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు పొన్నం మధు, పలు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోరండ్ల రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అమెర్, గంగుల దిలీప్, కొలగాని అనిల్, ఆశిక్ పాషా పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ విమోచనం

## జీడి మల్లేష్ బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు

జమ్మికుంట సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే): ఎంతోమంది అమరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రానికి విమోచన లభించిందని జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు జీడి మల్లేష్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళ వారం రోజు జమ్మికుంట పట్టణంలోని బిజెపి కార్యాలయం దగ్గర కార్యకర్తలతో కలిసి మల్లేష్ జాతీయ జెండా ఎగరవేసారు. అనంతరం నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి శ్రేణులు కేక్ కట్ చేసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ భారత్ దేశానికి 1947 ఆగస్టు 15 వ తేదిన స్వాతంత్రం వచ్చి దేశం మొత్తం సంబరాలు జరుపుకుంటే తెలంగాణ ప్రాంతం (హైదరాబాద్ సంస్థానం) ఆనాడు నిజాం నవాబు పరిపాలనలో ఉన్నదని గుర్తు చేశారు. నిజాం రాజు తన ప్రత్యేక సైన్యాన్ని (రజాకార్) ఏర్పాటు చేసుకొని దానికి కాసిం రజ్వి అనే ఒక నరరూప రాక్షసుడిని నాయకుడిని చేసి అతని ఆధ్వర్యంలో తెలంగాణలో మహిళ పైన అత్యాచారాలు చేయడం, మహిళలను వివస్త్రలను చేసి బతుకమ్మ ఆడించడం, దోపిడీలు చేయడం, చిన్న పెద్ద తేడా లేకుండా క్రూరంగా హింసించడం జరిగిందని గుర్తు చేశారు. నిజాం దుర్మార్గపు పరిపాలనకు వ్యతిరేకంగా ఎంతో మంది ఉద్యమించి అమరులు అయ్యారని అన్నాడు. ఆనాడు భారత దేశ హోంశాఖ మంత్రిగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో నిజాం రాజు ఈ ప్రాంతాన్ని భారతదేశంలో



విలీనం చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఈరోజు స్వేచ్ఛ వాయులు పిలుస్తున్నారంటే దానికి కారణం సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క కృషి అని, అతనిని తెలంగాణ ప్రజలు ఎప్పుడూ స్మరించుకోవాలని మల్లేష్ సూచించారు. జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాం పరిపాల నుండి ఈ ప్రాంత ప్రజలకు విమోచనం జరిగిన ఈరోజును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు జరిపించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఆనాటి టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఏర్పడితే తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా జరుపుతామని చెప్పి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత,టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో వుండి అధికారిక ఉత్సవాలు జరపకుండా ఈ ప్రాంత ప్రజలను అవమానపరచారని ఆక్రోసించారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వాని సెప్టెంబర్ 17 న అధికారికంగా ఉత్సవాలు జరిపించాలని డిమాండ్ చేశాడని, కానీ అతను ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ విషయాన్ని విస్మరించడం దురదృష్టకరమని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రెండు కూడా ఎంఐఎం పార్టీకి భయపడి, కొన్ని వర్గాల సంతృప్తికరణ కోసం తెలంగాణ ప్రజలను అవమానించారని నాయకులు తీవ్రంగా ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, ఇటికాల స్వరూప, మేక సుధాకర్ రెడ్డి, ఠాగూర్ రాకేష్, మోడెం రాజు, పత్తి జనార్ధన్ రెడ్డి, ఉడుగుల రవికుమార్, గర్రెపల్లి నిరుప రాణి, ఎండి రజియా, రాపర్తి ప్రవీణ్, మాదాడి సమ్మిరెడ్డి, ముకుందం సుధాకర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, ఉడుగుల మహేందర్, తాళ్లపల్లి తిరుపతి, యాంసాని సమ్మయ్య, కేశ స్వరూప, కనమల లక్ష్మి, కోండ్ల సులోచన, మిల్ పూరి రాజు, మోతే అర్జున్, వోల్లాల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిజాం రాచరిక పాలన అంత మొందింది, ప్రజాస్వామ్య పరిపాలన మొదలయ్యిన రోజు

## సుంకె రవిశంకర్ చొప్పదండి మాజీ శాసన సభ్యులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయిన్పల్లి సెప్టెంబర్ 17: బోయిని పల్లి మండల కేంద్రంలో తెలంగాణ తల్లికి విగ్రహానికి పూలమాల వేసి చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం జెండా వందనం చేశారు. అనంతరం ప్రెస్ మీట్ లో మాట్లాడారు. నిరంకుశ నిజాం పీడ విరుగుడైన రోజు..

రాక్షస రజాకర్ల పైశాచిక కరాల కృత్యాలకు చరమ గీతం పాడిన రోజు. రాక్షసుల పాలన నుండి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పొందిన రోజు. ఎందరో తెలంగాణ ప్రజల పోరాటాల ఫలంగా, మరెందరో తెలంగాణ వీరుల బలిదానాల ఫలితంగా, నిజాం నిరంకుశ కబంధహస్తాల నుండి తెలంగాణ రాష్ట్రం స్వేచ్ఛా వాయువులు పీల్చిన రోజు 'సెప్టెంబర్ 17'. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ "తెలంగాణ సమైక్యతా దినోత్సవ" శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణా ఆత్మ గౌరవంతో ఆటలా తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయం, అమరుల స్ఫూర్తికి ప్రతీక అయిన అమరవీరుల జ్యోతి మధ్యలో ఒక పార్టీకి చెందిన రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం బాధాకరమని చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పేర్కొన్నారు.

సచివాలయం ముందు రాజీవ్ విగ్రహం పెట్టడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు పిలుపు మేరకు ఆయన బోయినిపల్లి మండల కేంద్రంలో తెలంగాణా తల్లి విగ్రహనికి పాలాభిషేకం చేసారు.



అనంతరం అయన మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి డిల్లీలో కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికే రాజీవ్ విగ్రహం పెట్టారని మండిపడ్డారు.

గత ఏడాది జూన్, జులైలోనే కేసీఆర్ అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం తీసుకుని బేస్మెంట్ కూడా కట్టించారని చెప్పారు. ఇవాళ ఏ సందర్భం ఉందని విగ్రహావిష్కరణ చేశారని సీఎంను ప్రశ్నించారు. ప్రజాపాలన ప్రక్క దారి పట్టించేందుకే తెలంగాణా ప్రజల ఆత్మ గౌరవంతో ఆటలాడుతున్నాడు అని అన్నారు. గత కేసీఆర్ పాలనలో ఏరోజు కూడా రాజీవ్ గాంధీ పెట్టిన పేర్లు మార్చలేదని అన్నారు. పాలన గాలికి వదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వికృత చేష్టలు తెలంగాణా ప్రజలు అన్ని గమనిస్తున్నారని, తగిన సమయంలో తప్పకుండా బుద్ది చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ ఎంపీపీ సత్తినేని మాధవ్, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ



మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఐరెడ్డి మల్లారెడ్డి,గుంటి శంకర్,భీమనాథుని రమేష్, నల్లగొండ అనిల్ కుమార్, నిమ్మ శ్రీనివాసరెడ్డి,బాపురెడ్డి, బోయిని రాజు,బిఆర్ఎస్ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్ సెప్టెంబర్ 17(వాయిస్ టుడే)1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన అంతమై భారతదేశం మొత్తం స్వతంత్ర సంబరాలు జరుపుకుంటే, దేశం నడి మధ్యలో ఉన్న హైదరాబాద్ మాత్రం నిజాం పాలనలో ఉందని, హైదరాబాద్ సంస్థానం స్వేచ్ఛ వాయువు పీల్చుకోవడానికి ఏడాదికి పైగా సమయం పట్టిందని, తెలంగాణకు నిజమైన స్వాతంత్రం 1948 సెప్టెంబర్ 17న వచ్చిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను మంగళవారం రోజున బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్టీ కార్యాలయం వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు నిజమైన స్వాతంత్ర దినోత్సవమైన సెప్టెంబర్ 17ను అధికారికంగా జరుపుకోలేని దౌర్భాగ్యస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహించే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, ఓవర్గా ఓటు బ్యాంకు, మెప్పుకోసం కాంగ్రెస్ ఆరాటపడుతున్నట్టు స్పష్టంగా కనబడుతుందన్నారు. గతంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని బిఆర్ఎస్ మోసం చేస్తే, నేడు కాంగ్రెస్ కూడా అదే మోసం చేసి అదే పంథా లో నడుస్తుందన్నారు. ముఖ్యంగా తెలంగాణలో నిజాం, రజాకర్ల ఆగడాలను అరికట్టడానికి, వాళ్ల పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించడానికి భారత సైన్యం



యుద్ధమే చేసిందన్నారు. ఆనాడు ఒక్క మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జోక్యం చేసుకొని ఆపరేషన్ పోలో వంటి సైనిక చర్య చేపడితే రజాకర్లు తోక ముడిచారని , నిజాం సంస్థానాన్ని భారత ప్రభుత్వంలో విలీనం చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర చరిత్ర ప్రతి ఒక్కరూగ్రహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాని మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్యపురి ప్రధాన రహదారి పక్కన చెట్ల మొక్కలను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి నాటారు . అనంతరం బిజెపి సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్లు , జిల్లా, రాష్ట్ర ముఖ్య నేతలతో గంగాడి కృష్ణ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సభ్యత్వ నమోదుపై దృష్టి సారించాలని, రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లాను మెంబర్షిప్ లో నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి బీజేపీ శ్రేణులంతా తగిన కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ శాసన సభ్యురాలు బోడిగశోభ, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, బంగారు రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, ఎర్రబెల్లి సంపత్ రావు, దండు కొమురయ్య, పుప్పాల రఘు , జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, ఎడమ సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ , కార్పొరేటర్లు బండ సుమ రమణారెడ్డి, పెద్దపల్లి జితేందర్ అసెంబ్లీ కన్వీనర్లు దుబ్బాల శ్రీనివాస్ , గౌతమ్ రెడ్డి, ముత్యాల జగన్ రెడ్డి , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, శశి, గాయత్రి, శ్రీనివాస్, లక్ష్మణ చారి, నరహరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

కరీంనగర్ సెప్టెంబర్ 17(వాయిస్ టుడే)ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమరవీరులకు పూలతో అంజలి ఘటించి నివాళులు అర్పించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మంత్రితో పాటు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, మున్సిపల్ కార్పొరేటర్లు పాల్గొన్నారు.



## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

### ప్రత్యేక పూజలు చేసిన విశ్వకర్మ బ్రాహ్మణ సంఘం నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 17: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రము లో విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఉదరి నరసింహ చారీ ఆధ్వర్యంలో విశ్వ కర్మ జయంతి ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విశ్వ కర్మ భగవానుని చిత్ర పటానికి మండల విశ్వ బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొని పూల మాలలు వేసి పూజలు చేశారు.అనంతరం పలువురు మాట్లాడుతూ విశ్వ కర్మ భగవానుడు సృష్టి కి మూలం విశ్వ కర్మ భగవానుడు అని అతని నుంచి పంచ బ్రాహ్మలు వచ్చారని వారే విశ్వ బ్రాహ్మణులు అని ,విశ్వ బ్రాహ్మణులు దేవాలయాలు నిర్మాణం లో విగ్రహాలు చెక్కే వారు,ఇనుము,కర్ర పని చేసే వారు,బంగారం పని చేసే వారు,ఇత్తడి పని చేసే వారు విశ్వ బ్రాహ్మణులు అని ఈ విధంగా విశ్వ బ్రాహ్మణులు యొక్క కృషి మరువా రానిది అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉద్ధారి నరసింహ చారీ,ప్రధాన కార్యదర్శి పాశోజీ జగదీశ్వర చారీ,కోశాధికారి బొ గోజీ గంగాధర్ చారీ,ఉపాధ్యక్షుడు నరసింగోజు నాగభూషణం,బొగోజు భూమయ్య,మోగులోజు లక్ష్మి రాజం,కనపర్తి హన్మాండ్లు,అక్కప ల్లి శంకరయ్య, రాజేందర్, ప్రసాద్,వుదరి రమేష్,రాజురి కిరణ్, లక్ష్మ న్,కిరణ్,కైతోజు మల్లేశం,ప్రవీణ్,నర్దింగోజుహన్మండ్లు,కనపర్తి సత్తయ్య,రజనీకాంత్,రాజూరి రాములు, బూరుగుపల్లి శ్రీనివాస్,శ్రీనివాస్, పరమేష్, వెంకటాచారీ, రాజశేఖర్, రాజేశం,సదానందం,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 17: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి స్థానిక బస్టాండ్ వద్ద జాతీయ జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి వర్తకం కోసం వచ్చిన ఆంగ్లేయుల నుండి దేశానికి 1947లో స్వాతంత్రం వస్తే, రజాకార్ల పాలనలో ఉన్నటువంటి తెలంగాణ మరియు మహారాష్ట్రలోని కొంత భాగము కర్ణాటకలోని కొంత భాగముకు స్వాతంత్రం రాలేదు, ఉక్కుమనిషి దేశ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ తీసుకొని సంస్థానాలను అన్నింటిని ఏకం చేసి తెలంగాణ ప్రజలను రజాకార్ల పాలన నుండి సెప్టెంబర్ 17 1948 విమోచనం కలిగించిన రోజు, అని అన్నారు,ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరిసరాములు, దళిత మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అమ్మిరి శెట్టి గంగయ్య, మండల ఉపాధ్యక్షులు బోగోజి గంగాధర్ చారి, బిజెపి నాయకులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, సారంపల్లి రాజు,బిజెపి ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రాజూరి కిరణ్, శ్రావణపల్లి అనిల్, తుమ్మనపల్లి కిరణ్, బోయిని ప్రసాద్, రేగురి సంతోష్,శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## చెస్ ఆఫీసులో జెండా ఎగరవేసిన సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 17: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గఆదేశాల మేరకు ప్రజాపాలనొ భాగంగా బోయినపల్లి మండల కేంద్రంలో సెస్ ఆఫీసు ముందు సెస్ డైరెక్టర్ కోట్టపల్లి సుధాకర్ జాతీయ జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్ ,సెస్ ఏ ఈ ప్రశాంత్ , సెస్ సిబ్బంది లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు ఏ హెచ్ లు పాల్గొని జెండా కార్యక్రమం విజయవంతం చేశారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, 18 సెప్టెంబరు 2024



## ఘనంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినవేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 17: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. అనంతరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఎదిగి మూడుసార్లు ముఖ్యమంత్రిగా మూడుసార్లు ప్రధానమంత్రిగా దేశానికి సేవ చేస్తూ ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి గొప్ప పేరు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు%ఎ%అలాంటి వ్యక్తి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయడం చాలా ఆనందంగా ఉంది అని, నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని రాజరాజేశ్వర స్వామి యొక్క దీవెనలు ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు, బిజెపి చొప్పదండి నియోజకవర్గం దళిత మోర్చా మండలాధ్యక్షులు సుంకపాక ప్రభు, బిజెపి మండల ఉపాధ్యక్షులు బోగో జి గంగాధర్ చారి, బిజెపి మండల కార్యదర్శి బూరుగుపల్లి శ్రీనివాస్ చారి,సారంపెల్లి రాజు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మినుకుల శ్రీనివాస్, రాజూరి కిరణ్, శావణ పెల్లి అనిల్, తుమ్మనపల్లి కిరణ్, మంద రవి, భూత్ అధ్యక్షులు సింగరి వెంకటేష్, ఎడపల్లి చంద్రయ్య, బోయిన్ ప్రసాద్, ఎడపల్లి మహేష్, శావణపల్లి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు,

## మండల పరిషత్ కార్యాలయంపై రెపరెపలాడిన జాతీయ జెండా

### జాతీయ జెండా ఆవిష్కరించిన మండల ప్రత్యేక అధికారి



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 17: ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని బోయినపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయములో మండల ప్రత్యేక అధికారియస్ వినోద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఇట్టి కార్యక్రమంలో యం పి డి ఓ బీమా జయశీల ,యం పి ఓ శ్రీధర్ , సూపరిండెంట్ జి రవీందర్ ,ఎ పి యం సభిత , సీనియర్ అసిస్టెంట్ జి సురేష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ జి శ్రీనివాస్ , టైపిస్ట్ వంశీ కృష్ణ రెడ్డి ,మరియు మండల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దివస్



భీమదేవరపల్లి వాయిస్ టుడే సెప్టెంబర్ 17: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 14 హిందీ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని హిందీ దివస్, హిందీ భాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పుల్ల ప్రభావతి, కొత్తకొండ పాఠశాల హెచ్ఎం సునీత రాణి, హిందీ పండిట్ ఇందిరా ఠాగూర్, రామానుజ స్వామి, సుకన్య, జ్యోతి, అగ్నిజ్ జ్యోతి, నాగలత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

కరీంనగర్ సెప్టెంబర్ 17(వాయిస్ టుడే)కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో మంగళవారంనాడు ప్రజపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమీషనరేట్ కేంద్రంలో గల క్వార్టర్స్ గార్డ్ వద్ద పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కమీషనరేట్ పోలీస్ కార్యాలయం (సిపిఓ) లో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (పరిపాలన %ఢ% శాంతిభద్రతలు) ఎ. లక్ష్మినారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు ఎ లక్ష్మి నారాయణ (శాంతి భద్రతలు), ఎసిపి శ్రీనివాస్ రావు , ఎస్బిఐ సృజన్ రెడ్డి, ఆర్ఐ లు , కుమారస్వామి, శ్రీధర్ రెడ్డి లతో పాటుగా వివిధ విభాగాలకు చెందిన సూపరిండెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మెరుగైన పారిశుద్యం ద్వారానే గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకొంటాయి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– మెరుగైన పారిశుద్యం ద్వారానే గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకొంటాయని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అన్నారు.మంగళవారం నాడు భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను ఆయన సన్మానించారు. గ్రామంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ... ఈరోజు నుండి వచ్చే అక్టోబరు 2 వరకు పక్షం రోజుల పాటు అన్ని గ్రామాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలునిర్వహించబడతాయని, ప్రజలను స్వచ్ఛత వైపు నడిపించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. మెరుగైన పారిశుద్యం ద్వారానే స్వచ్ఛ గ్రామాలు రూపుదిద్దుకొంటాయని అన్నారు. గ్రామాలలోని ప్రధాన కూడళ్లు, పంచాయితీ భవనాలు, అంగన్వాడీ భవనాలు తదితర స్థలాలలో చెత్త లేకుండా చేయడం, మురుగు కాల్వల పూడికతీత చేపట్టడం జరుగుతుందని, కంపోస్టు షెడ్ లలో తడి పొడి చెత్త వేరు చేయడం, తడి చెత్త వ్యర్థాలతో ఎరువు తయారీ, తద్వారా గ్రామ పంచాయితీలకు ఆదాయం కల్పించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించడం తదితర చర్యలు వీటిలో భాగమని అన్నారు. పారిశుద్య కార్యక్రమాలపై అవగాహన



చర్యలు చేపట్టాలని, అందులో భాగంగా పాఠశాలలు, కాలేజీలలో వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించాలని, పబ్లిక్ స్థలాలలో గోడలపై పారిశుద్య అవగాహనపై పెయిటింగ్స్ నిర్వహించాలని, స్వయం సహాయక మహిళా సంఘాల తోడ్పాటుతో ప్రజల భాగస్వామ్యంతో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామ పంచాయితీ పారిశుద్య కార్మికులకు, సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని, తడి చెత్త, పొడి చెత్త నిర్వహణపై అవగాహన కలిగించాలని, అవసరమైన ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, ప్రతి ఇంటికి మరుగుదొడి తప్పనిసరి ఉండేలా చూడడం, నీరు నిల్వ అవుతున్న ప్రాంతాలను గుర్తించి కమ్యునిటీ సోక్ పిట్స్ నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచిస్తూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామ సభల ద్వారా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.అంతకు ముందు గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, లీడ్ జిల్లా మేనేజర్ శివరామకృష్ణ, అడిషనల్ ఆర్.డి.ఓ. సురేష్, మండల అభివృద్ధి అధికారి చిలుకూరి శ్రీనివాస్, మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా.. కుటుంబ నిర్ధారణ

కొత్తగూడెం: అర్హతలున్నా రేషన్‌కార్డు లేకపోవటంతో రూ.2లక్షల్లోపు రుణమాఫీకి దూరమైన అన్నదాతల కుటుంబాల నిర్ధారణ ప్రక్రియ వేగవంతమవుతోంది. రుణమాఫీ అర్హులను గుర్తించే క్రమంలో వ్యవసాయశాఖ అధికారులకు క్షేత్రస్థాయిలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం.. రుణమాఫీ పోర్టల్‌లో మరో మూడు ఐచ్ఛికాలను తీసుకొచ్చింది. తద్వారా ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో కుటుంబ నిర్ధారణ ప్రక్రియ జోరందుకుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. గతంలో ప్రతి మండలంలో సగటున 50 కుటుంబాల సర్వే పూర్తయితే కొత్తగా ఐచ్ఛికాలను చేర్చటం వల్ల ఆసంఖ్య సుమారు 100 వరకు ఉంటోందని వెల్లడిస్తున్నారు.

### ఇంకొన్ని అంశాలపై స్పష్టత కరవు

రుణమాఫీ అమలులో సాంకేతిక సమస్యలను ఏవిధంగా పరిష్కరిస్తారనే విషయంలో వ్యవసాయశాఖ అధికారులతో పాటు బ్యాంకర్ల వద్ద స్పష్టత కొరవడుతోంది. ఆధార్‌కార్డుకు అనుగుణంగా బ్యాంకు పాసుపుస్తకంలో పేర్లు లేకపోవటంతో ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో అనేక మంది అన్నదాతలు రుణమాఫీకి దూరమయ్యారు. ఈసమస్య పరిష్కారానికి రైతులు బ్యాంకులను ఆశ్రయించారు. పేర్లు తప్పుగా ఉన్నవారి వివరాలను వ్యవసాయాధికారులకు పంపిస్తున్నట్లు బ్యాంకర్లు చెబుతున్నారు. అయితే ఆధార్‌కు అనుగుణంగా బ్యాంకులో పేర్లను ఎవరు, ఎప్పుడు మార్చుతారనే విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వటం లేదు. రూ.2లక్షల కంటే అదనంగా ఉన్న రుణాన్ని అన్నదాతలు చెల్లిస్తే మిగతా అప్పు మాఫీ చేస్తామని ప్రజాప్రతినిధులు ప్రకటిస్తున్నా ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాలేదని అధికారులు చెబుతున్నారు.

## సింగరేణిలో బహుమతుల కలకలం

కొత్తగూడెం: సిరుల తల్లి సింగరేణిలో ఇటీవల చోటుచేసుకుంటున్న ఘటనలు ఆ సంస్థకు మచ్చతెచ్చే విధంగా ఉంటున్నాయి. సింగరేణి సంస్థలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులకు ఓ సంస్థ.. ఇటీవల ల్యాప్‌టాప్‌లను బహుమతిగా ఇవ్వటంతో తీవ్ర దుమారం రేపుతోంది. ఇప్పటికే సింగరేణిలో కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ కల్పనలో అవకతవకలపై సీబీడీ దర్యాప్తు జరిపిన విషయం విదితమే. సింగరేణికి సంబంధించి టెండర్ల నోటిఫికేషన్లు, ఇతర వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న ఓ సంస్థ.. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలోని కొన్ని శాఖల అధికారులకు రూ.లక్ష చొప్పున విలువ జేసే 100 నుంచి 120 బహుమతులు ఇచ్చినట్లు తెలుస్తోంది. వీటిలో ల్యాప్‌టాప్‌లు, డెస్క్‌టాప్‌లు, ట్యాబ్‌లు తదితరాలు ఉన్నాయని సమాచారం. సింగరేణి ద్వారా సదరు సంస్థకు గతేడాదిలో లాభాలు వచ్చాయని, అందుకే సంబంధిత అధికారులకు బహుమతులు అందజేసిందనే వాదనలు వ్యక్తమవుతున్నాయి. యాజమాన్యం కాకుండా ఓ గుత్తేదారు సంస్థ సింగరేణి ఉద్యోగులకు బహుమతులు ఇవ్వటంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ అంశంపై విజిలెన్స్ విచారణకు ఉన్నతాధికారులు ఆదేశించినట్లు తెలుస్తోంది. అయితే బహుమతుల అందజేతపై ఇటు సింగరేణి అధికారులు, అటు విజిలెన్స్ విభాగం అధికారులు స్పందించకపోవటం గమనార్హం.

## ప్రధానార్చకుడిపై చర్యలకు రంగం సిద్ధం

భద్రాచలం: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ప్రధానార్చకుడు పొడిచేటి సీతారామానుజాచార్యులుపై క్రమశిక్షణ చర్యలకు రంగం సిద్ధమైంది. ఆయన ఒకేసారి రెండు వివాదాలను మూటగట్టుకున్నారు. కోడలిపై (దత్తత కొడుకు సీతారాం భార్యపై) లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే వివాదం వెలుగులోకి వచ్చింది. అతడి కోడలు తన స్వగ్రామమైన ఏపీలోని తాడేపల్లిగూడెం పోలీసులకు గత నెలలో ఫిర్యాదు చేశారు. సీతారామానుజాచార్యులు వావివరసలు మరచి అతని పోలికలతో కొడుకు కావాలని తనను వేధించేవాడని, తీవ్ర అసభ్యకరంగా ప్రవర్తించేవాడని ఫిర్యాదు పత్రంలో ప్రస్తావించారు. ఇందులో ప్రధానార్చకుడితో పాటు అతడి కుమారుడు సీతారాం కీలకమవటంతో వీరిపై ఆగస్టు 14న అక్కడ కేసు నమోదైంది. **మెమోలు జారీ..:** ఈఓ రమాదేవి వీరిద్దరికీ చెరో షోకాజ్ నోటీసు, మెమో ఇచ్చి వివరణ అడిగారు. తాడేపల్లిగూడెం కేసు నమోదు సంగతి కార్యాలయానికి సమాచారమందించలేదు. దీన్ని దాచిపెట్టారు. ఈ అంశంపై తండ్రీకొడుకులకు మెమోలు ఇచ్చినట్లు తెలిపారు.




## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గం లో పలుచోట్ల జాతీయ జెండాను ఎగరవేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.

